ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 05, ఫిబ్రవరి 2025 16 పేజీలు


16వ పేజీలో...

## చారిత్రక ఆనవాళ్లు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




# ముందుగా ఎంపీటీసీ ఎన్నికలకు.. సన్నాహాలు

- కొనసాగుతున్న ప్రాదేశికాల పునర్విభజన
- కుల గణన సర్వే, ఎస్సీ వర్గీకరణ నివేదికలను ఆమోదించిన కేబినెట్
- అసెంబ్లీలో నివేదికలపై జరిగిన చర్చ
- సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసిన ప్రభుత్వం
- ఈనెల 15లోగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం

గ్రామపంచాయతీలకు ముందుగా ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ప్రభుత్వం ఎంపీటీసీ ఎన్నికలు ముందుగా నిర్వహించి ఆ తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పరిస్థితులు అవగతం అవుతున్నాయి. ప్రస్తుతం ఎంపీటీసీల పునర్విభజన కార్యక్రమం కొనసాగుతుంది. ఆయా జిల్లాల్లో ఎంపీటీసీల డీలిమిటేషన్ ఎలా చేయాలో ఎంత జనాభా ఉంటే ఒక ఎంపీటీసీ స్థానాన్ని ఖరారు చేయాలో ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలో ఎంపీటీసీల డిలిమినేషన్ కొనసాగుతుంది. కొత్త మండలాలు ఏర్పడటం, గ్రామపంచాయతీలు సైతం ఏర్పాటు చేయడంతో డి లిమిటేషన్ చేయక తప్పడం లేదు. ఈ క్రమంలోనే ముందుగా ఎంపీటీసీల ఎన్నికలు జరిపించేందుకు ప్రభుత్వము సిద్ధమవుతున్నట్లు సమాచారం. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈనెల 15 లోపు ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని ముందుగా ఎంపీటీసీల ఎన్నికలు జరుగుతాయని ఆ తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు ఉంటాయని ఖమ్మం జిల్లాలో నిర్వహించిన పర్యటనలు ఆయన స్పష్టం చేశారు. దీంతో వివిధ రాజకీయ పార్టీల శ్రేణుల్లో చర్చ ప్రారంభమైంది.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ప్రభాతవార్త

### కొత్త పంచాయతీలకూ ఎన్నికలు

ప్రాదేశికాలకు ముందుగా ఎన్నికలు నిర్వహించేందుకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుంది. ఎంపీటీసీల స్థానాల పునర్విభజనకు ఆయా జిల్లాల నుండి నివేదికలను కూడా తెప్పించుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం, ఎన్నికల సంగం సన్నాహాలను చూస్తుంటే ముందుగా ప్రాదేశిక ఎన్నికలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎంపీటీసీలతోపాటు జెడ్పిటిసి ఎన్నికల సైతం నిర్వహించేందుకు అడుగులు పడుతున్నాయి. ఇది ఇలా ఉండగా సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు జస్టిస్ షమీం అక్బర్ అధ్యక్షతన ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ ప్రక్రియ పూర్తి చేసింది. సోమవారం మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,సభ్యులు నివేదికను రాష్ట్ర మంత్రివర్గానికి నివేదించారు. అంతేకాకుండా సమగ్ర కుల గణన సర్వేకు సంబంధించి నివేదికలను కూడా రాష్ట్ర


6వ పేజీలో...

## బాలల రక్షణకే బాల రక్షా భవన్

**ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 – ప్రభాతవార్త: బాలల రక్షణకే బాల రక్షా భవన్‌ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్‌లోని అన్ని గదులను

## ఇసుక ట్రాక్టర్ మాయం వెనుక.. హస్తం ఎవరిది?

**రెవెన్యూ, పోలీసు శాఖల తీరుతో గందరగోళం**

ములకలపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : పిల్లి గుడ్డిదైతే ఎలక ఎకసెకలాడిందట సరిగ్గా ములకలపల్లి రెవిన్యూ పోలీస్ అధికారుల తీరు ఇలాగే ఉంది. సాక్షాత్తు మండల మేజిస్ట్రేట్ తహశీల్దార్ ఇసుక ట్రాక్టర్ మాయం అయిన ఘటనపై పిర్యాదు చేసి 15 రోజులు గడుస్తున్నా మాయమైన ట్రాక్టర్ ఎక్కడుంది...? ఎవరు మాయం చేశారు అన్న విషయంపై పోలీసులు స్పందించక పోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరు డిపారట్మెంట్లు ఒకరిపై ఒకరు పొసగని సమాధానాలు, స్టేట్ మెంట్లు ఇస్తూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. రెండు డిపార్టుమెంట్లు



**15 రోజులుగా కనిపించని ఇసుక ట్రాక్టర్ ఇరు డిపార్ట్మెంట్లు వింత వివరణలు**

## ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనుల హత్య


10వ పేజీలో...

## ఐఈడీ పేలి ఇద్దరు జవాన్లకు గాయాలు

8వ పేజీలో...

హుటా హుటిన హెలికాప్టర్‌లో రాయ్‌పూర్ కు తరలింపు



## ముందుగా ఎంపీటీసీ ఎన్నికలకు సన్నాహాలు

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రివర్గానికి నివేదించిన అనంతరం చర్చించిఆమోదించారు. ఆ తర్వాత శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, కుల గణన సర్వే అంశాలపై చర్చ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేశామని, కుల గణన సర్వే చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు శాసనసభలో ప్రకటించారు. ఈ రెండు నివేదికలపై శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది. బీసీల రిజర్వేషన్లు కూడా 42 శాతానికి పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నారు. గత కొంతకాలంగా బీసీలు రిజర్వేషన్లు పెంచాలని స్థానిక సంస్థల్లో సముచిత ప్రాధాన్యత కల్పించాలని వివిధ పార్టీలలోని బీసీలు ఆందోళనలు ఐక్యంగా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీల రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో పెంచి అమలు చేసే దిశగా ప్రభుత్వము అడుగులు వేస్తుంది. న్యాయపరమైన చిక్కులు లేకుండా సమస్యలు ఉత్పన్నం కాకుండా బీసీ జనాభా కు తగ్గట్టుగా రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఎంపీటీసీల పునర్విభజన పూర్తికాగానే వివరాలను మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించనున్నారు. పార్టీ పరంగా మండల పరిషత్ ఎన్నికలు జరగనున్నాయి. పార్టీ పరమైన ఎన్నికలను ముందుగా నిర్వహించి ఎన్నికల్లో సత్తా చాటి ఆ తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలపై దృష్టి సారించేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో నే ముందుగా ప్రాదేశిక ఎన్నికలు జరగనున్నాయి. ఇది ఇలా ఉండగా కొత్తగా ఏర్పాటైన గ్రామపంచాయతీలకు సైతం ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇప్పటికే ఓటర్ల జాబితాలను సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుతో వార్డు సభ్యుల సంఖ్య పెరుగుతుంది. కొందరికి రాజకీయ పదవులు దక్కనున్నాయి. రాజకీయ నిరుద్యోగం తీరనుంది. కొత్త గ్రామ పంచాయతీల పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. పాత పంచాయతీల్లోని ఓట్ల జాబితాను తొలగించి కొత్త పంచాయతీల్లో జాబితాలను తయారు చేశారు. అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ప్రస్తుతము అభ్యంతరాల స్వీకరణ ప్రారంభమైంది. ఈనెల 7న తుది జాబితాను ప్రచురించి సిద్ధంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొత్త పంచాయతీలకు కొత్త సారథులు రానున్నారు. పునర్విభజనతో ఎంపీటీసీల స్థానాలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఏది ఏమైనాప్పటికీ స్థానిక ఎన్నికల ఎన్నికల హడావుడి గ్రామాల్లో ప్రారంభమైంది. ముందుగా ఏ ఎన్నికలు జరిగినా వివిధ రాజకీయ పార్టీల శ్రేణులు పోటీకి సిద్ధంగా ఉన్నారు. గత కొంతకాలంగా పొలిటికల్ గ్రౌండ్ను సిద్ధం చేసుకున్నారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో ఆయా పార్టీల శ్రేణులు ఎవరు ధీమాలో వారు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ మాయం వెనుక "హస్తం" ఎవరిది..?

(మొదటి పేజీ తరువాయి..)

ఎందుకు ఇలా బాధ్యత రాహిత్యంతో వ్యవహరిస్తున్నాయి..? ప్రజల్లో హుందాగా ఉండాల్సిన అధికారులు ప్రజల్లో ఎందుకు చులకన అవుతున్నారో అర్ధం కావడం లేదు. అసలు ఇసుక టాక్టర్ మాయమైన విషయమై మండల వ్యాప్తంగా ఇంత చర్చ జరుగుతుంటే రెండు శాఖల ఉన్నతాధికారులు సైతం ఎందుకు స్పందించకుండా వ్యవహరిస్తున్నారో అర్ధం కావడం లేదు. అసలేం జరిగింది..?మండలంలో గత నెల 17న మూకమామిడి శివారులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ములకలపల్లి గిర్ధవర్2 బాదావత్ భద్రు ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి రెవిన్యూ కార్యాలయానికి తరలించారు. అధికారులు సీజ్ చేసిన ట్రాక్టర్ గత నెల 20న మాయమైందని గుర్తించారు. అనంతరం ట్రాక్టర్ మాయం ఆయన ఘటన పై పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా పిర్యాదు చేసినట్లు రెవిన్యూ అధికారులు చెపుతున్నారు. ట్రాక్టర్ మాయమై నేటికి పదిహేను రోజులైనా కేసు పురోగతి లేకపోవడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక ట్రాక్టర్ ను ఎవరైనా అపహరించారా...? లేక ఏం జరిగింది అన్న విషయంపై గందరోళం నెలకొంది. ఈ విషయమై అధికారులు తాత్స ర్యం చేయడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెవిన్యూ అధికారులు మాత్రం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని చెపుతూ చేతులు దులుపుకుంటున్నారు. ట్రాక్టర్ మాయంపై సాక్షాత్తూ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, తహశీల్దార్ పిర్యాదు చేసినా కేసునమోదు కాపోవడం ఆశ్చర్యానికి గురి స్తుంది. ట్రాక్టర్ మాయం లో పోలీస్, రెవిన్యూ శాఖల పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయం... డబ్బు కేసును ముందుకు పోకుండా చేస్తున్నాయా...?ఇసుక అక్రమ రవాణా కేసులో రెవిన్యూ అధికారులు సీజ్ చేసిన ట్రాక్టర్ విషయంలో స్థానికంగా ఉన్న అధికార పార్టీ నేతలు ఒత్తిడి చేసినట్లు తెలుస్తుంది. కేసులు నమోదు చేయకుండా వదిలేయాలని అధికారులను మేనేజ్ చేసినట్లు చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో రెవిన్యూ అధికారులు ట్రాక్టర్ యజమాని దగ్గర కొంత నగదు తీసుకొని గుట్టుచప్పుడు కాకుండా వ్యవహరిస్తూ కేసు విషయం లో గందరగోళం చేస్తున్నట్లు తెలియ వస్తుంది. రాజకీయ ఒత్తిడి మూలంగా ఇటు పోలీసు శాఖ కూడా అంటి ముట్టనట్లు తప్పించుకు తిరుగుతున్నట్లు పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.

ఈ విషయమై స్థానిక తహశీల్దార్ జి పుల్లారావు ను వివరణ కోరగా ట్రాక్టర్ మాయమైన ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాం. ఎస్సై కిన్నెర రాజశేఖర్ ను వివరణ కోరగా పిర్యాదు చేసిన మాట నిజమే . రెవిన్యూ అధికారులు ఫైన్ విధించి వదిలేశారని తెలిపారు. పోలీస్ రెవిన్యూ అధికారులు పొంతన లేని సమాధానాలు చెప్పడమే ఇందులో కొసమెరుపు. ఉన్నతాధికారులు స్పందించకుంటే ఈ గందరగోళానికి తెరపడదు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పొనుగోటి రంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సూర్యాపేట



**అనంతగిరి ఫిబ్రవరి 04 ప్రభాత వార్త :** రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బిసిలను తప్పుడు లెక్కలు చూపి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, ప్రభుత్వ నివేదిక తప్పుల తడక అని జాతీయ బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా అన్నారు.మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన వివరాలు వెల్లడించగా అది సమగ్ర కుల గణన తప్పుల తడకగా వుందని ఉన్నారు. 1931 లెక్కల ప్రకారం దేశంలో 52 శాతం బిసిలు ఉన్నారని, అలాంటిది నేడు బిసిలు 70 శాతం వుంటారని చెప్పారు. ఎన్నికల్లో లబ్ది పొందడం కోసం బిసిలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అస్త వ్యస్తంగా బిసి కులగణన నిర్వహించిందని అన్నారు. చాలా మంది నాయకుల ఇండ్లలోకి సర్వే అధికారులు వెళ్లి సర్వే నిర్వహించలేదని, చాలా చోట్ల సర్వే నిర్వహిం చకున్న చేసినట్టు చూపారని అన్నారు. తెలంగాణలో నివసిస్తున్న ఇతర రాష్ట్రాల వాళ్ళు, అగ్రవర్ణాలు బిసి కుల గణనకు సహకరించలేదని అన్నారు. అంతేకాక అగ్రవర్ణాలు సర్వే సిబ్బందిని ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆరోపిం చారు. బిసిలు ఈ రాష్ట్రంలో 60 శాతముకు పైగా వున్నారని గుర్తు చేశారు. అలాగే ప్రత్యే కంగా మైనారిటీ రిజర్వేషన్లు వుండాలని, వారిని బిసి ముస్లింలుగా గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లకు గండి కొడుతున్నా రన్నారు. ఇప్పుడు ఇస్తున్నటువంటి బిసి జనాభా లెక్కల్లో కులగణలో బిసి జనాభా లెక్కలతో పాటు ముస్లిం బిసిలు అని చెప్పి ఏదైతే ఒక పదం వాడారో అది తప్పు అని, బిసి ముస్లిం లు అనే పదాన్ని వెంటనే ప్రభుత్వం ఉప సంహరించుకోవాలన్నారు. ఈ విషయంపై బిసి సంక్షేమ సంఘం తరపున బిసి కమీషన్ ను కలుస్తామ న్నారు. బిసి కుల గణనలో రాష్ట్ర ప్రభుత్వం బిసిలను పూర్తిగా విస్మరిస్తున్నదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలన్నారు.

## కలకోవలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**మునగాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు: గద్దల అశోక్ మాదిగ,ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ముఖ్యఅతిథిగా కొత్తపల్లి అంజయ్యమాదిగ, హాజరై మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీవారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తూ ఎమ్మార్పీఎస్ పిలుపు మేరకు హాజరై ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. కలకోవ గ్రామశాఖ అధ్యక్షులుగా పాతకోట్ల బాలయ్య, గౌరవ సలహా దారులుగా: కుడుముల వీరయ్య పెద్దమాదిగ, సిర్రా శ్రీను, కుడుముల బిక్షం, ఉపాధ్యక్షులుగా:సిరా శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా: మునగలేటి నవీన్, ఉపాధ్యక్షులుగా: మంద రాజేష్, గద్దల శ్రీకాంత్, కార్యదర్శిగా: మునగలేటి నాగేష్,సహాయ కార్యదర్శిగా పడిసిరి నరసింహా రావు, సంయుక్త కార్యదర్శిగా ఉప్పరి సందీప్, కార్యదర్శిగా సిర్ర వెంక టేశ్వర్లు, కోశాధికారిగా పాతకోట్ల విక్రమ్, లనుఎన్నుకున్నారు.



## మొక్కజొన్నలో పేనుబంక నివారణకు ఏస్పేట్‌ను పిచికారి చేయాలి

### పంటల పరిశీలనలో వెల్లడి

చింతకాని ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలో మొక్కజొన్న సాగు చేసిన ప్రతి ఒక్క రైతు పేనుబంకను ఎస్పెట్ ద్రావణాన్ని 0.1 గ్రాములు పిచికారి చేయాలని వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య తెలిపారు మంగళవారం మండల కేంద్రంలో చింతకాని గ్రామంలో మొక్కజొన్న సాగు చేసిన రైతులు పొలంలోకి వెళ్లి మొక్కజొన్న పంటలో పేను బంకను పరిశీలించి దానికి కావలసిన నివారణ చర్యలకు మందును పిచికారి చేయాలని తెలిపారు... అనంతరం మండలంలో మరికొన్ని గ్రామాలలో రైతులను కలిసి వారికి పేనుబంక తెగులు నివారించడానికి కావలసిన మందులు రైతులకు తెలియపరిచారు. మండలంలో వివిధ గ్రామాల్లో జరుగుతున్న డిజిటల్ క్రాఫ్ బుకింగ్ ను పరిశీలించడం జరిగింది చింతకాని గ్రామంలోని జరుగుతున్న డిజిటల్ క్రాఫ్ బుకింగ్ పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస వ్యవసాయ విస్తరణ అధికారులు సుప్రజ కళ్యాణి ఆయేషా రాము ఆయా గ్రామ రైతులు పాల్గొనారు

## లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమం జరిపి తీరుతాం

నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పులువేల గొంతుల కార్యక్రమాని ఎవరు ఆపలేరని మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ కోదాడ నియోజకవర్గం కోశాధికారి మందుల రాంబాబు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రం లో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణన్న తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులు చూపిస్తూ పోలీస్ శాఖ నుండి అనుమతులు రాకుండా అడ్డు పడుతుందన్నారు.ఈ కార్యక్రమం లో అసాంఘీక శక్తులు చేరి విధ్వంసం సృష్టించే అవకాశం, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని పోలీస్ అధికారులు చేత చెప్పించడం బాధాకరం అన్నారు.ఈ కార్యక్రమం ఎవరిపై యుద్ధం కాదని ఎస్సి వర్గీకరణ న్యాయబద్ధమైనదని,మాదిగ ల ఆకాంక్ష ను ప్రపంచానికి తెలియజేయడం కోసమే జరుగుతుందన్నారు.7 న జరిగే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుపడితే కాంగ్రెస్ ప్రభుత్వ కూల్చుడానికి మాదిగలే ముందు నడుస్తారని ఆయన హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడిగూడెం మండలం రత్నవరం గ్రామ ఎమ్మార్పీఎస్ కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. నడిగూడెం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మిట్ట గనుపుల మోసే ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకోవడం జరిగింది . గ్రామ శాఖ అధ్యక్షులుగా మొ లుగురి నరసింహా రావు ఉపాధ్యక్షులుగా ఇవాళ పంగు సైదిబాబు ప్రధాన కార్యదర్శి కలకొండ సాల్మాన్ కోశాధికారులుగా కలకొండ నాగరాజు కార్యదర్శిగా కాంపాటి ప్రతాప్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొలుగురి సైదులు మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## ప్రజలు క్యాన్సర్ పై భయాందోళన వీడాలి

**మునగాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** ప్రజలు క్యాన్సర్ పై భయాందోళన విడాలని జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రశేఖర్ రేపాల డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల లో ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో వారు మాట్లాడుతూ గుట్కా పాన్ పరాగ్ పొగాకు సంబం ధించిన పదార్థాలు తింటే క్యాన్సర్ వస్తుందని తెలిపారు. అలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. అప్రమత్తతో వ్యాధులు దూరం నేటి అధునాతన విజ్ఞానంతో ఎంతటి మొండి వ్యాధులకైన పరిష్కారం మార్గం ఉందన్నారు. ప్రజలు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.

# కాంగ్రెస్‌ది మొత్తం బోగస్ సర్వేనే...

**- 51 శాతం ఉన్న బీసీ జనాభా 46 శాతం ఎట్లా అయింది.?**

**- కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ**

*కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ చేపట్టింది మొత్తం బోగస్ సర్వేనే అని, సర్వేల పేరుతో ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారు తప్ప ప్రజలకు ఒరిగిందేమీలేదని, నాడు సమగ్ర కుటుంబ సర్వేలో 51 శాతం ఉన్న బీసీ జనాభా 46 శాతం ఎట్లా అయిందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చెర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీనే సర్వే రిపోర్ట్‌ను తగలబెట్టమనడం అందుకు నిదర్శనమని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తరనుకుంటే కామన్‌సెన్స్ లేకుండా మాట్లడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ జనాభాపై మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలకు నమ్మకం లేదన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుంటే, రేవంత్ రెడ్డి ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారని, 57 రకాల వివరాలను ఎలా ఇస్తాం ? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం ? అంటూ మాట్లాడారని, కానీ నేడు ముఖ్యమంత్రి అయ్యాక బోగస్ సర్వేలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ఈ ప్రత్యేక శాసనసభ సమావేశాల్లో బిల్లు ఏమైనా తెస్తున్నారేమో అని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరులు అనుకున్నారని, కానీ ఆనాటి సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 1 కోటి 85 లక్షల 61 వేల 856 అంటే 51శాతం, ముస్లిం బీసీల 10 శాతం కూడా కలిపితే, మొత్తం బీసీల సంఖ్య 61 శాతం ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేతో రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలు 51 శాతం ఉన్న బీసీ జనాభా 46 శాతం ఎట్లా అయిందని, 1 కోటి 64 లక్షలకు బీసీ జనాభా ఎలా తగ్గిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీనే సర్వే రిపోర్ట్‌ను తగలబెట్టండి అని ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు అద్దం పడుతోందని, ఇక్కనైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధితెచ్చుకుని మాట్లాడాలని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైెర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి హితవు పలికారు.

# తప్పుడు తడకలుగా కాంగ్రెస్ కులగణన సర్వే

**- టీబీజీకేఎస్ నేతలు కాపు కృష్ణ, కూసన వీరభద్రం**

*కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:*



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ గారు. సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రంలు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగలనా తప్పుడు తడకలుగా ఉంది. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి క్యాబినెట్ సమావేశం నిర్వహించడంతో చారిత్రాత్మక ప్రకటన ఉంటుంది బీసీలకు న్యాయం జరుగుతుంది అనుకున్నాం. గతంలో మా బిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసినప్పుడు రేవంత్ రెడ్డి తెలివి ఉన్న వాళ్ళు ఎవరైనా సర్వేలో పాల్గొంటారా అని మాట్లాడారు. ఇప్పుడు సర్వే నిర్వహించి 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తారని అనుకున్నాం. గతంలో 61 శాతం ఉన్న బీసీలను తప్పుడు లెక్కలతో 56 శాతం అని మాత్రమే అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ తగ్గారని అగ్ర కులస్తుల పెరిగారని చెప్పడం ఎంతవరకు న్యాయం. అప్పటి సముగ్ర కుటుంబ సర్వేను చేసింది కూడా ప్రభుత్వమే చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వమే సాధికారికంగా చేసింది. సమగ్ర కుటుంబ సర్వే అధికారికంగా వెబ్సైట్లో పెట్టడం జరిగింది. ఆరోజు ఒక్కరోజులోనే ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు తీసుకోవడం జరిగింది. మూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల మంది ఈ సర్వేలో పాల్గొని వారి వివరాలు తెలిపారు. ఆనాడు సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 51 శాతం హిందూ బీసీలు ఉంటే 10 శాతం ముస్లిం బీసీలు కలుపుకుంటే 61 శాతం ఉండేవారు. 2014 రాష్ట్రంలో ఉన్న 51 శాతం మంది బీసీలు 2024లో 46 శాతానికి ఎట్లా తగ్గిందని ప్రతి ఒక్క బీసీ బిడ్డలు అడుగుతున్నారు. అనాడు 2014లో కోటి 85 లక్షల 61 వేల మంది ఉంటే నేడు 2024లో ఏట్లా 21 లక్షలు తగ్గి కోటి 64 లక్షలకు కుదించపడ్డది. పదేండ్ల తర్వాతా బిసి జనాభా ఏవిధంగా తగ్గుతుంది. కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ సర్వే ను తగలబెట్టమని కాంగ్రెస్ ఎమ్మెల్సీలు నాయకులు అంటున్నారు. ఈ రోజు ప్రభుత్వం శాసన సభలో పెట్టిన సమాచారంలో బీసీ సోదరులను మభ్య పెట్టడానికి చేస్తున్న ప్రయత్నం. 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ల బిల్లు తెస్తారు అనుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వంపైన రాష్ట్ర ప్రజలకు నమ్మకం లేదు. ఏదో ఒకటి చేసి స్థానిక సంస్థల్లో గెలుపొందాలన్నా దురాశతో ప్రజలకు ఏమీ లబ్ధి చేకూర్చకపోయినా ఏదో లబ్ధి చేస్తామని ప్రయత్నం చేస్తూ ప్రజల ముందు బొక్క బోర్ల పడటం జరుగుతుంది. ఇటువంటి రాజకీయ ఎత్తుగడలు చేస్తూ ప్రజల్ని మభ్య పెట్టే వారికి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బుద్ధి చెప్పాలని కోరడం జరుగుతుంది.

## అభివృద్ధి ప్రధాతకు ఆత్మీయ సన్మానం



*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

పదవిలో ఉన్నంత కాలం వార్డు అభివృద్ధికి తోడ్పాటును అందించి పదవి విరమణ పొందిన సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్‌కు సన్మానం చేశారు. మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో వార్డులోని 70 మంది సభ్యులు, బూడిదగడ్డ మసీద్ కమిటీ సదర్ కమిటీ సభ్యులు సన్మానించారు. తన పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి దామోదర్ అని ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమీరుద్దీన్, సర్వర్, జహంగీర్, మొయినుద్దీన్, జమీర్ అహ్మద్, షఫీయుద్దీన్, బషీర్, ఖాజా, రఫి, అజీజ్, రహీం, ఉమర్, యాకూబ్‌ల పాల్గొన్నారు.

## జెడ్పి సీఈవో తో కలిసి మొక్కను నాటిన విశ్వామిత్ర చౌహాన్

*చుంచుపల్లి, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*



పర్యావరణ పరిరక్షణకై వాక్ ఫర్ ట్రీస్ అనే కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారి మూడు విశ్వామిత్ర చౌహాన్ జెడ్పి సీఈవో నాగలక్ష్మితో కలిసి ఐ డి ఓ సి కార్యాలయపు ప్రాంగణంలో మామిడి మొక్కలు నాటారు. చిన్నారికి మొక్కల పట్ల ఉన్న ఆసక్తి పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతు బాధ్యతగా చేస్తున్న కృషి నిజంగా గొప్పదని ప్రతి ఒక్కరు చిన్నారిని ఆదర్శంగా చేసుకుని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు పర్యావరణ రక్షణ మన అందరి రక్షణ అని అన్నారు భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి మొక్కలు నాటాలని అన్నారు.

## నేరాలు-దారుణాలు

## గంజాయి కేసు లో ముగ్గురు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

గంజాయి కేసులో పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ (ఎఫ్.ఏ.సి. స్పెషల్ జడ్జి ఫర్ ఎన్. డి. పి. ఎస్.మొదటి అదనపు జిల్లా జడ్జి )పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ జి.ప్రవీణ్ కుమార్ 2019 నవంబర్ 11న టేకులపల్లి సెంటర్లో వాహన తనిఖీ చేస్తుండగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చెందిన భూక్య రాము, బోడా సుమన్, నల్గొండ జిల్లా నార్కెట్పల్లి పల్లిపాడుకు చెందిన బొంతు శంకరయ్యలు ఆటోలో టేకులపల్లి బోడుకు వెళ్లేసెంటర్‌లో ఆపి పరిశీలించగా అట్టి ఆటోలో గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని వాటి బరువు 31 కేజీ 165 గ్రాములు, వాటి విలువ 4 లక్షల 67,470 రూపాయలు కలిగి ఉన్నదని టేకులపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరము అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రాజు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు. కోర్టులో ఐదుగురు సాక్షుల విచారణ అనంతరము పై ముగ్గురిపై నేరము రుజువు కాగా, ఒక్కొక్కరికి పది సంవత్సరాల కఠిన కారగార శిక్ష, ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ స్పెషల్ ఆదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్, పి.వి.డి. లక్ష్మిలు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ (ఎస్. ఐ.)జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్. కె.అబ్దుల్ ఘని, పిసి( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పులి రమేష్ లు సహకరించారు.

## అధికసంఖ్యలో స్వామి వారి దర్శించి తరించిన భక్తజనం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి పాతగుట్ట నందు ఈ నెల 3వ తేదీ నుంచి శ్రీస్వామి వారి అధ్యయనోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ అధ్యయనోత్సవాలు ఈ నెల 6వ తేదీ వరకు జరగనున్నాయి.


Form No. 3

See Regulation – 15(1)(n)]

**DEBTS RECOVERY TRIBUNAL-I, HYDERABAD (DRT-I)**

**3rd FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD - 500001**

**Case No. OA/470/2024**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**CANARA BANK**

**VS**

**NARAYANI AGENCIES - GOKUL BAKERY AND GENERAL STORES AND ANOTHER**

BETWEEN:

**Canara Bank**

is a body corporate constituted under the Banking Companies (Acquisition & Transfer of Undertakings) Act, 1970 and having its Head Office at No. 112, J C Road, Bengaluru - 560002 **Branch Office at Mamillagudem Branch,** Khammam, Telangana - 507001 **Rep. by its Authorized Officer K Vijay Chand, S/o. K Ranga Rao,** Aged about: 51yrs, Mail ID:cb8484@canarabank.com **...Applicant**

**AND**

1. **NARAYANI AGENCIES, Rep by its Proprietor Atluri Sainath, S/o. Venkateswarlu,** Office at H.No.11-10,704/2, Opp Anjaneyaswamy Temple, Lalitha Villa, Burhanpuram, Khammam-507001.
2. **GOKUL BAKERY AND GENERAL STORES, Rep by its Proprietor Atluri Sainath, S/o.Venkateswarlu,** Office at H.No.2-1-251, Ghandhi Chowk, Khammam, Telangana-507003.
3. **ATLURI SAINATH, S/o. Venkateswarlu,** Aged 36 years, Occ : Business, Male, R/o.H.No.11-28, Garla Village & Mandal, Mahabuababad District, Telangana-507210. **...Defendants**

**SUMMONS**

WHEREAS, OA/470/2024 was listed before the Hon'ble Presiding Officer/ Registrar on 03-02-2025.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.38,46,738/-application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank of financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before registrar officer, DRT-I, Hyderabad on **11-03-2025 at 10:30 AM** failing which the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this date 03-02-2025**

**Signature of the Officer Authorized to issue Summons**




## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ వద్ద ఆందోళన చేపట్టాలని బిఆర్ఎస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో, భద్రాచలం మండలంలో బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, యూత్ నాయకులు ప్రదీప్, పుట్టి గోపి లను గత రాత్రి 11 గంటల సమయంలో పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.ఈ అరెస్టులపై స్పందించిన ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడ ుతూ .. ప్రజా పాలనలో ముందస్తు నిర్బంధాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ప్రభుత్వం నిర్బంధాలతో గళాన్ని నొక్కాలని చూస్తోందని విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు ఈ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఆందోళన చేసే హక్కు మా హక్కు అంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు.

## త్రిష మరింత ఎత్తుకు ఎదగాలి

**-సిపిఐ ఆధ్వర్యంలో అభినందన సభ**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



భద్రాచలం ముద్దుబిడ్డ, ప్రపంచ అండర్ 19 క్రికెట్ కప్ విజేత గొంగడి త్రిష మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి జాతీయ మహిళా ప్రధాన క్రికెట్ జట్టుకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు కంభంమెట్టు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో పుట్టి పెరిగి తండ్రి రామిరెడ్డి అడుగుజాడలలో క్రికెట్ ఓనమాలు నేర్చుకొని జాతీయస్థాయికి త్రిష ఎదగడం భద్రాచలానికే కాకుండా తెలంగాణకే గర్వకారణం అని అన్నారు. భారత్ అండర్ 19 జాతీయ జట్టులో శతకం బాది, ఫైనల్ మ్యాచ్ లో కీలక 3 వికెట్లు తీసి జట్టు విజయానికి, ప్రపంచ కప్పు కైవసం చేసుకోవడానికి పాట పడింది అని, సిరీస్, టోర్నీ సాధించింది ఈ దేశం ఆమె వైపు చూసేలా సత్తా చాటిందని చెప్పారు. ఇక్కడ మా కళ్ళముందే బుడిబుడి అడుగులతో నడిచిన త్రిష ప్రపంచ వేదిక పైకి వేగంగా అడుగులు వేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, రాబోయే రోజుల్లో భారత ప్రధాన జట్టులో చోటు సాధించి, ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ నాయుడు, మారెడ్డి శివాజీ, శోభన్, సాయి, మహేష్, త్రిమూర్తులు, కొండబాబు, గంగాధర్, సాయిరాం, విజయ్ కుమార్, మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ కేసు నమోదు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ కి చెందిన మాదిరెడ్డి సీత అనే మహిళ గత నెల 20న తన అకౌంట్ లో నగదు ఎంత ఉందో తెలుసుకునేందుకు తన అకౌంట్ ను పరిశీలిస్తుండగా తన అకౌంట్ నుంచి మూడు విడతలుగా రూ. 60 వేలు మాయం అయ్యినట్లుగా సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీత ఫిర్యాదులో ఈ విదంగా పేర్కొంది. నగదు మాయం అయిన వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసానని,అదే విధంగా తన పేరు మీద ఎటువంటి క్రెడిట్ కార్డు లేనప్పటికి, సదరు రూ. 20 వేలు వేరు వ్యక్తుల అకౌంట్ బదలాయించినట్లుగా తన బ్యాంక్ స్టేట్మెంట్ లో ఉందని అట్టి విషయాన్ని కూడా ఫిర్యాదు చేసానని, అనంతరం సైబర్ క్రైమ్ నుంచి రూ. 76వేలు హోల్డ్‌లో పెట్టినట్లు గా తనకు ఒక మెసేజ్ వచ్చిందని, ఇదే విషయాన్ని మంగళవారం మాదిరెడ్డి సీత స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసానని తెలియజేసింది. ఈ మేరకు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రశ్నించే వారిని నిర్మూలించాలనుకోవడం మూర్ఖత్వమే

**-ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

**-భద్రాచలంలో ఘనంగా ప్రారంభమైన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



దేశంలో తాడిత, పీడిత, ఆదివాసీ అట్టడుగు పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ప్రజాస్వామిక వాదులను,కవులు, కళాకారులు, విప్లవ కమ్యూనిస్టులను నక్సలైట్ల పేరిట భౌతికంగా నిర్మూలించాలనుకోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రాక్షస మూర్ఖత్వపు చర్యలకు నిదర్శనాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోనీ బత్తుల నగర్ లో పి.డి.ఎస్.యు. (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ జనరల్ కౌన్సిల్ ను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ, దేశ సంపదను అంబానీ, ఆదాని, టాటా, బిర్లా లాంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మతోన్మాద కుంపట్లు రాజేసేందుకే విద్య రంగాన్ని కాషాయీకరిస్తున్నదని, కుల, మత, భాషాధిపత్యాలను పునరుద్ధించేందుకు విద్యారంగంలో సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 దేశ లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమైనదని అన్నారు. దేశంలో 30 కోట్ల మంది చదువులు పూర్తిచేసుకున్న విద్యార్థి ,యువతకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. దేశంలోని ప్రజల సామాజిక, ఆర్థిక, జీవన స్థితిగతుల్లో సమానత్వాన్ని తీసుకురాకుండా దేశంలో నక్సలిజాన్ని రూపుమాపడం మోడీ, అమిత్ షా ల తరం కాదని తెలిపారు. ప్రభుత్వాలకు ప్రజల అభివృద్ధి పట్ల ఏమాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉన్న అందరికీ ఉచిత విద్య, వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని దోపిడి, పీడన, కుల, మత,అణిచివేత లేని సమానత్వ సమాజ స్థాపన కోసం జరిగే ప్రజా పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొదటి రోజు "మతోన్మాద ఫాసిజంవిద్యారంగంపై దాని ప్రభావం"అనే క్లాసు ను విద్యా పరిరక్షణ కమిటీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రమేష్ పట్నాయక్ బోధించారు. "భారత జాతీయోద్యమంలో విప్లవ విద్యార్థుల పాత్ర" అనే క్లాసును పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ బోధించారు. జనరల్ కౌన్సిల్ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ విప్లవ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి,హన్మేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, కాంపాటి పృద్వి, ఎస్. అనిల్, నరేందర్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఖిల్, ప్రవీణ్, సాయి, కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు నరేందర్, వెంకటేష్, సీతారాం, అజయ్, సంధ్య, కావ్య, రాకేష్, మహేందర్, భద్రాచలం డివిజన్ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల నడుమ అంబురాని అంటిన బాల మేళ

**-నర్సపురం కాంప్లెక్స్ పరిధిలోని బాల మేళ 25 విజయవంతం**

**-ఉత్సహంగా బాలమేళాలో పాల్గొన్న 24 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచనల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యచరణ ప్రణాళికలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని నర్సపురం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న 24 ప్రభుత్వ పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ బాలమేళ-25 విద్యార్థుల ఆనందోత్సవాల నడుమ బాలమేళ విజయవంతం అయింది. ఈ బాలమేళను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు సీతరామపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. కాంప్లెక్స్ పరిధిలో ఉన్న 24 పాఠశాలలో బాలమేళను ఒక ప్రణాళిక బద్ధంగా నిర్వహించారు. ప్రాథమిక స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్, గణితంలో 1 నుండి 5 తరగతుల విద్యార్ధులలో తరగతి వారిగా కనిస అభ్యసన సమర్థ్యలను సదించలనే లక్ష్యంతో కొన్ని నెలలుగా ప్రణాళికంగా రూపొందించిన బాలమేళను పలువురు ఉపాధ్యాయులు విజయవంతంగా నిర్వహించారు. ఈ బాలమేళలలో ఉత్తమ పాఠశాలను గుర్తించి ఆ పాఠశాలకు కాంప్లెక్స్ స్థాయి బాలమేళ ఉత్తమ పాఠశాల అవార్డు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బాల మేళలో అన్ని పాఠశాలల విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారని, ఈ బాలమేళను విజయవంతం చేసిన ఉపాధ్యాయులందారికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మండల స్థాయిలో మండల విద్యాశాఖ ఆధ్వవర్యంలో ఉత్తమ పాఠశాలను ఎంపిక చేసి పాఠశాలకు అవార్డు ప్రధానోత్సవం అనంతరం జిల్లా స్థాయిలో నిర్వహించే బాలమేళకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కారంపుడి దశంబాబు, చిగురుమల్ల శ్రీనివాస్, జి.శ్రీనివాస్, కిషన్, ఆశలత సభ్యులుగా 24 పాఠశాలలను సందర్శించి రిపోర్ట్‌ను తయారు చేస్తారని ఆయన తెలిపారు.

## లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులు

*చర్ల, ప్రభాతవార్త :*

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో మాద్ బచావో అభియాన్ అనే లొంగుబాటు విధానంతో ముగ్గురు మావోయిస్టులు లొంగిపోయారని నారాయణపూర్ జిల్లా ఎస్పీ ప్రభాత్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..లొంగిపోయిన మావోయిస్టులు రైను కత్రామి పార్టీ సభ్యుడిగా చురుకుగా పనిచేస్తున్నారని, పార్వతి కశ్యప్ మరియు ఫగ్గు గోటా మిలీషియా సభ్యులుగా చురుకుగా పనిచేస్తున్నారని వెల్లడించారు.లొంగిపోవడానికి కారణాలు సంస్థ ఆలోచనల పట్ల భ్రమలు మరియు నిరాశ మరియు సంస్థలో పెరుగుతున్న అంతర్గత విభేదాలు, నారాయణపూర్ జిల్లాలో జరుగుతున్న నక్సల్ వ్యతిరేక ప్రచారం మరియు అభివృద్ధి పనులు కూడా ఒక పెద్ద కారణమని, వేగంగా నిర్మించిన రోడ్లు మరియు గ్రామాలకు చేరుతున్న వివిధ సౌకర్యాలు వారిని ఆకట్టుకున్నాయని అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులందరూ సమాజంలోని ప్రధాన స్రవంతిలో చేరడం ద్వారా నిర్భయంగా సాధారణ జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నారని చెప్పారు. 2024 నుండి, 77 కి పైగా పెద్ద మరియు చిన్న మావోయిస్టులు లొంగిపోయారని, ఇప్పుడు అబూజ్‌మద్‌లో అభివృద్ధి, భద్రత మరియు శాంతి కల త్వరలో నెరవేరుతుంది. లొంగిపోయిన తరువాత, అన్ని మావోయిస్టులకు ప్రోత్సాహకంగా రూ. 25,000 చెక్కు ఇవ్వబడిందని, మరియు నక్సల్ నిర్మూలన విధానం కింద అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు వారికి అందించబడతాయని తెలియజేశారు.



# అభాగ్యులకు తనవంతు సహకారాలు అందిస్తున్న కిరణ్‌కుమార్

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రం కొత్తగూడెంలో గత కొన్ని నెలలుగా కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి, ఎన్నో ఇబ్బందులు పడుతూ ఫుట్‌పాత్ మీద జీవనం సాగిస్తున్న వృద్ధుడు బాబూరావు అతని దుర్భర జీవితాన్ని, కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి అతను పడుతున్న బాధను గమనించిన జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గత నెలలో ఉచిత వైద్య సేవలు అందేలా సహకరించారు. తన సొంత డబ్బుతో రెండు నెలలకు సరిపడా ఖరీదైన మందులు ఇప్పించాడు. అయిన వాళ్లే పట్టించుకోని పరిస్థితుల్లో, ఇబ్బందుల్లో ఉన్న వారిని చూసి పలకరిస్తే ఎక్కడ సహాయం అడుగుతారేమోనని పరిచయం ఉన్న వాళ్ళు పక్కకి తప్పుకొని వెళ్తున్న నేటి రోజుల్లో, తనకేమీ కానటువంటి, తనకు సంబంధం లేని నిర్భాగ్యుల పట్ల కిరణ్‌కుమార్ ఔదార్యాన్ని చూపిస్తున్నాడు. చలికి వణుకుతూ ఫుట్పాత్ మీద ఉన్నటువంటి అనాథలకు దుప్పట్లను స్వెటర్లను పంపిణీ చేసి నిర్భాగ్యుల పట్ల తన మానవత్వాన్ని చాటుకున్నాడు. కాళ్లకు ఇన్ఫెక్షన్ అయిన బాబూరావును కిరణ్ స్వయంగా ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి దగ్గరుండి తాను కూడా ఫస్ట్‌ఎయిడ్ చేయడంలో సహాయ పడ్డారు. మానవసేవే మాధవసేవ అని పెద్దలు చెప్పిన మంచి మాటే స్ఫూర్తిగా కిరణ్ కుమార్ సేవలు నిలుస్తాయి. వయస్సులో చిన్న వాడే అయినా కిరణ్ ఆలోచనలు, పనులు గొప్పవి అనడంలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వం ఇలాంటి వారిని ఆదుకోవాలని కిరణ్ కోరుతున్నారు. కిరణ్ కుమార్ సేవలను పలువురు అభినందిస్తున్నారు.

# ఏరియా ఐఎన్టియుసి ప్రాతినిధ్య సంఘ స్ట్రక్చర్ కమిటీ



*రుద్రంపూర్, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ప్రాతినిధ్య సంఘ స్ట్రక్చర్ కమిటీ సమావేశం జిఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. సింగరేణి వ్యాప్తంగా కొత్తగూడెం ఏరియా అత్యధిక ఉత్పత్తి సాధించడం ముఖ్యపాత్ర పోషిస్తున్న సత్తుపల్లి కార్మికుల కొరకు గతంలో మాదిరిగా కొత్తగూడెం నుండి సత్తుపల్లికి బస్సు సౌకర్యం మేనేజ్మెంట్ ఏర్పాటు చేయాలని, అండర్ గ్రౌండ్ లో ఉన్న జనరల్ మజ్దూర్స్, ఫిట్టర్స్, ఎలక్ట్రీషన్స్‌కు సర్ఫేస్ వేకెన్సీ కల్పించి ఫిలప్ చేయాలని, కార్మికుడు వారి కుటుంబ సభ్యులకు హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్ కు రిఫెరల్ కొరకు వస్తే, రిఫరల్ పేపర్స్ మీద సంతకాల కోసం తిరిగి ఇబ్బంది పడుతున్నారు, హాస్పిటల్లోనే డిజిటల్ సిస్టం ద్వారా పంపించే విధంగా చూడాలని, జే.వి.ఆర్, సిహెచ్పిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్.సి.హెచ్.పి తరహాలో ఇన్సెంటివ్ విధానం అమలు చేయాలని నిర్ణయించారు. రామవరంలో పెట్రోల్ బంక్, బ్యాంక్, సూపర్ బజార్లు సత్తుపల్లి, రామవరం, రుద్రంపూర్, గౌతంపూర్ త్రీ ఇంక్లైన్ ఏరియాలలో ఏర్పాటు చేయాలి, అదే విధంగా సత్తుపల్లిలోని పి.వి.ఎన్, కాలనీలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, సమంత సి.ఎస్.పిలో ఉన్నటువంటి లిఫ్ట్ పనిచేయడం లేదని, మరొక లిఫ్టుతో పాటు జేవిఆర్ సిహెచ్‌పిలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని తదితర అంశాలను స్ట్రక్చర్ కమిటీలో పొందుపరచడం జరిగిందన్నారు. వాటిపై కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సానుకూలంగా స్పందించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన సమస్యలను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్, జిఎం స్ట్రక్చర్ కమిటీ సభ్యులు ఎండి రజాక్, చెన్నకేశవరావు, నాగార్జున, ఎస్ఓటు జిఎం జివి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఏజెంట్ పద్మావతి ఖని బి రవీందర్, డీజీఎం(పర్సనల్) బి. శివకేశవరావు, జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, డిజిఎం (ఈ అండ్ ఎం) జే వి ఆర్ సి హెచ్ పి కే సోమశేఖర రావు, డిజిఎం (ఐ ఈ డి) ఎన్. యోహాన్, డిజిఎం (ఈ అండ్ ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, మెడికల్ సూపరింటెంట్ సార్ ఎం. పరశురాములు, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే దేవదాస్, విజయ సందీప్ పాల్గొన్నారు.

# ఖమ్మం డీసీఎంఎస్ ద్వారా 4.13 లక్షల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోళ్ళు

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*



ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ద్వారా 2024-2025 వానాకాలం వరి ధాన్యం 4.13 లక్షల క్వింటాళ్ళకి గాను రూ.116.49 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో మంగళవారం కొత్వాల ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించారు. ఖమ్మం జిల్లాలోని 29 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3.18 లక్షల క్వింటాళ్ళకు గాను రూ.89.71 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. భద్రాద్రి జిల్లాలోని 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 94,960 క్వింటాళ్ళకు గాను 26.78 కోట్లు ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఈ సీజన్‌లో మొత్తం సన్న, దొడ్డు రకాల వరి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. భద్రాద్రి జిల్లాలో ఈ సీజన్ నుండే ధాన్యం కొనుగోళ్ళు చేశామని, రాబోయే సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను మరింత విస్తరిస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ సందీప్ పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వార్షిక పూజలు



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలం పరిధి లక్ష్మీదేవిపల్లి లోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం 11వ వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. దేవాలయం అర్చకులు బ్రహ్మశ్రీ పెద్దోజు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పతాకావిష్కరణ, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, మహాగణపతి పూజ, మండపారాధన, మూలమంత్రాలతో హోమము, ఉత్సవమూర్తుల పల్లకీసేవ, మహానైవేద్యం వంటి పూజలు నిర్వహించారు. సుమారు 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నూతన కమిటీని సన్మానించిన కొత్వాల ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన దేవాలయ నూతన కమిటీని కొత్వాల అభినందించారు. శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం ధర్మకర్త కాపర్తి వెంకటాచారి, అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాలాచారి, ప్రధాన కార్యదర్శి మోతుకూరి రవీంద్రాచారి, కోశాధికారి జుజ్జూరి ప్రభాకరాచారి, మొగులోజు సీతారామాచారి, చింతోజు బ్రహ్మనాథ్, మోతుకూరి రవీంద్రాచారి, సీతారామాచారి, కాసర్ల రామారావు, వెంకటాచారి, తిరుమలాచారి, బ్రహ్మరావు, మసనం శ్రీనివాస రావు, శ్రీపాద సత్యనారాయణ, మధు, తిరుపత్, బాబు, జోగేశ్వరాచారి, మోహనకృష్ణ, పద్మ, లక్ష్మీ, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, గంధం నర్సింహారావు, పాల్గొన్నారు.

# సప్లమెంటరీ ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

*చంద్రుగొండ ప్రభాతవార్త*

మండల పరిధిలో ఉన్న 14 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సప్లమెంటరీ ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ లిస్ట్ లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో బయ్యారపు అశోక్ అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు. అనంతరం వారందరికీ సప్లమెంటరీ ఓటర్ల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ లిస్టు విడుదల చేయడం జరిగిందన్నారు ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే స్థానిక బిఎల్ఓ లకు, లేదా పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాన్, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, టిడిపి, సిపిఎం, సిపిఐ, పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కొడకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, దారం గోవిందరెడ్డి, నల్లమోతు రఘుపతిరావు, వారాధి సత్యనారాయణ, కొదుమూరి సత్యనారాయణ, పెద్దిని వేణు, రాంపండు, పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# మిర్చికి 25 వేలు గిట్టుబాటు ధర కల్పించాలి...



*జూలూరుపాడు, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మిర్చి పంటకు పాతికవేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. పాపకొల్లు లో యాసా రోశయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గడచిన రెండేళ్లుగా చీడపీడలతో తెగుళ్లతో దెబ్బతిన్న మిర్చి రైతు ఈ సంవత్సరం మిర్చి ధరలు దారుణంగా పడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితులలోకి నెట్టి వేయబడ్డాడని అన్నారు, క్వింటాకు 21 వేల ధర పలకగా ప్రస్తుతం 14 వేలకు పడిపోయిందని బహిరంగ మార్కెట్లో వ్యాపారులు పదివేల నుంచి 12 వేలకు మించి ధర పెట్టడం లేదని, దీనితో మిర్చి రైతాంగం ఒకవైపు పెరిగిన పెట్టుబడులు మరోవైపు తగ్గిన దిగు దిగుబడులు ఇంకోవైపు ఆశనిపాతంలా పాతాళానికి పడిపోయిన మిర్చి ధరతో అప్పుల బారిన పడిన రైతాంగం ఆత్మహత్యలే శరణ్యమనే పరిస్థితుల్లోకి వెళ్తున్నారని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని మిర్చి రైతుకు పాతికవేల రూపాయలు మద్దతు ధర కల్పించేలా సరైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్వింటాకు అయిదు వేల రూపాయలు బోనస్ ఇవ్వాలని తద్వారా దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు, ఈ సమావేశం నాయకులు వూడల సుధాకర్, అప్పికట్ల శ్రీనివాసరావు, కొట్టి, నరసింహారావు ,బ్రహ్మారావు, అప్పికట్ల సతీష్, వేణు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# బీఎస్పీ పార్టీకి యెర్రా కామేష్ రాజీనామా

*కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు యెర్రా కామేష్ మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2020 నవంబర్ 12వ తేదీన బీఎస్పీ లో జాయిన్ అయింది మొదలు ప్రతి సంవత్సరం జిల్లా అధ్యక్ష హోదాలో 2020, 2021వ సంవత్సరంలో నాకు నిర్దేశించిన జన కళ్యాణ్ దివస్ డబ్బులను అందజేయడం జరిగింది. 2022 , 2023 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో నాకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీకి నిర్దేశించిన డబ్బులను అందజేయడం జరిగింది. 2023 శాసనసభ ఎన్నికల్లో పార్టీ నుండి పోటీ చేయుటకు అవకాశం కల్పించినందుకు పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల ఇచ్చిన జన కళ్యాణ్ దివస్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగతంగా నాకు ఐదు లక్షలు ప్రతి అసెంబ్లీకి లక్ష చొప్పున ఐదు లక్షలు మొత్తం కలిపి 10 లక్షల రూపాయలను లక్ష్యంగా విధించినారు. కానీ అట్టి లక్ష్యాన్ని నేను అందజేయలేక పోతున్నందుకు చింతిస్తూ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాని అట్టి రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్‌కు పంపినట్టు తెలిపారు. ఇన్ని రోజులు బీఎస్పీలో తనకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కామేష్ తో పాటు జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, వినయ్, సోను, బన్ను తదితరులు బీఎస్పీ పార్టీకి రాజీనామా చేశారు.

# వేసవిలో త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

వేసవిలో తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా పది రోజుల ప్రత్యేక కార్యచరణ ద్వారా త్రాగునీటి సరఫరా లో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ప్రత్యేక డ్రైవ్‌పై మండల స్థాయి సమావేశాలను నిర్వహించి, రోజు వారీ షెడ్యూల్‌ను రూపొందించి మండల బృందాలను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవో, మిషన్ భగీరథ ఏ ఈ మరియు పంచాయతీ సెక్రెటరీ లు కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ఎక్కడైతే త్రాగునీటి సరఫరా లో సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించి తద్వారా వేసవిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు . అన్ని మరమ్మత్తులు మరియు సమస్యలను పరిష్కరించి రానున్న వేసవిలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ గ్రామాలలో త్రాగు నీటి సమస్య లను టోల్ ఫ్రీ నంబర్ 18005994007 ద్వారా తెలియపరచడం ద్వారా పరిష్కరింపబడతాయని కలెక్టర్ తెలిపారు.

## బాలల రక్షణకే బాల రక్షా భవన్..

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*






బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్‌లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయంకు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలతను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్, చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డి సి డి వో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు సహకరించాలి...

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*





జిల్లాలోని భద్రాచలం మరియు సారపాక గ్రామపంచాయతీల లో ఓటరు జాబితా వివిధ దశల తయారీ, ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం మరియు సారపాక గ్రామపంచాయతీలో ఓటరు జాబితా తయారు చేయడం, ప్రచురణ మరియు అభ్యంతరాల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 7వ తేదీ వరకు పూర్తి చేయుటలో రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీలో 41,008 మంది ఓటర్లు మరియు సారపాక లో 19,044 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఏదైనా తప్పులు లేదా మార్పులు ఉన్నట్లయితే లికిత పూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు ఆరవ తేదీ సాయంత్రంలోగా అందజేయాలని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, నేషనల్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ మరియు సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు...

*కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సును సింగరేణి మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు గారి ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం.పరశురాములు సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి డాక్టర్ డి . లలిత, హెల్త్ ఆఫీసర్ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఈ యొక్క సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్ ను ప్రాథమిక దశలో ఉన్నప్పుడు గమనించినట్లయితే వ్యాధిని వ్యాప్తి చెందకుండా నివారించుకోవచ్చని తెలియజేశారు. డాక్టర్ లలిత మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ డే లక్ష్యం ప్రజల్లో అవగాహన పెంచడం తద్వారా క్యాన్సర్ కళంకం తగ్గించడం అన్ని క్యాన్సర్ తో బాధపడుతున్నవారికి మద్దతు ఇవ్వడానికి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంలో అనేక కార్యక్రమాలు అమలులో ఉన్నాయని తెలియజేసారు. సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రించబడతాయని, కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరుస్తాయని అన్నారు. క్యాన్సర్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వ్యాధి. క్యాన్సర్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని, మూడింట రెండొంతుల క్యాన్సర్ మరణాలు పేద, మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తున్నాయి. అందులో ఎక్కువ భాగం ముందుగా గుర్తించి చికిత్స అందించడం ద్వారా నయం చేయొచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు వారి నిత్య జీవితంలో ఆరోగ్యకరమైన జీవన శైలి విధానాలను పాటించడం ద్వారా క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (ఎఫ్ అండ్ ఎ) కే. హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, జికే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీరమేష్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, ఇంచార్జ్ సర్వే మధుసూదన్, డాక్టర్ ఎం.పరశురాములు, మెడికల్ సూపర్డెంట్, డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, ఏం మురళి, సీనియర్ పిఓ, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## మోడీ ప్రభుత్వంలో వంచనకు గురౌతున్న కార్మికులు



*ములకలపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*

మోడీ కార్పొరేట్ విధానాల వలన దేశంలో కార్మిక, కర్షకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సిపిఐ, సిపిఎం, ప్రజాపంథా పార్టీల సంయుక్త సమావేశంలో నాయకులు ఎండి యూసుఫ్, పోతుగంటి లక్ష్మణ్, ఊకంటి రవి, నరాటి ప్రసాద్‌లు మాట్లాడుతూ మోడీ పదేళ్ళ పాలనలో కార్పొరేట్ శక్తులకు ప్రోత్సాహం కల్పిస్తూ రైతులకు అన్యాయం చేస్తూ చట్టాలను మార్చుతూ ప్రజల నడ్డివిరుస్తుందన్నారు. రైతులకు ఒక్కరూపాయి అప్పు మాఫీ చేయని మోడీ కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లలో మాఫీ చేస్తూ ఊడిగం చేస్తుందన్నారు. కార్మిక చట్టాలు మార్పులు చేసి బహుళజాతి కంపెనీలకు కార్మికుల శ్రమ దోచిపెడుతుందని ఆరోపించారు. తక్షణం మోడీ తెచ్చిన నల్ల కార్మిక రైతు చట్టాలు మార్పులు చేయాలని కోరుతూ 5వ తేదీన జరుగు నిరసన కార్యక్రమాలలో లెఫ్ట్ అనుబంధ ప్రజా సంఘాల పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోర్స రామకృష్ణ, గౌరి నాగేశ్వరావు, నిమ్మల మధు, మాలోత్ రవీందర్, హరనాద్ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాసత్యతపై అవగాహన కార్యక్రమం

*ములకలపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో మంగళవారం ఆర్థిక అక్షరాసత్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, లోన్‌లు సక్రమంగా కట్టి సిబిల్‌స్కోర్‌ని జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. అనంతరం ఆర్‌బిఐ కౌన్సిలర్ నవీన్‌బాబు మాట్లాడుతూ పొదుపులు చేసుకోవాలని, పొదుపులు చేసుకోవడం ద్వారా భీమా ప్లాన్స్ రెన్యువల్ అవుతాయని అన్నారు. సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించి పిఎం జీవన్‌జ్యోతి బీమా యోజన ఏడాదికి రూ.436 చొప్పున 18 నుండి 50 ఏళ్ళ లోపు వారు కట్టుకోవాలని, పిఎం సురక్ష భీమా యోజన ఏడాదికి రూ.20లు కట్టాలని దీనిపై అవగాహన కల్పించుకొని ఈ బీమాలపై వచ్చే లబ్ధిపొందాలని పేర్కొన్నారు. అదే విధంగా సైబర్ క్రైమ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తెలియని లింక్‌లు క్లిక్ చేయొద్దని, ఓటిపి, పిన్ నెంబర్‌లు ఎవరితో షేర్ చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌జి సిసి రమాదేవి, విఎఓ నాగమణి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల నిరసన

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం వల్ల తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం, రామవరంలో నల్ల బ్యాడ్జి ధరించి నిరసన కార్యక్రమం చేపట్టటం జరిగింది. ఈ కార్యాక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణకు ఇద్దరు బీజేపీ మంత్రులు ఉండి కూడా ఈ అన్యాయాన్ని ప్రశ్నించక పోవడం చాలా బాధాకరమని, తక్షణమే తెలంగాణకు నిధులు కేటాయించాలని, లేని పక్షం లో తెలంగాణ లో తిరుగుతున్న బీజేపీ మంత్రులను అడుగడునా అడ్డుకుని నిరసనలు వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యాక్రమంలో హరిసింగ్, శి. సత్యరాజు, జానీపాషా, కొమరయ్య, పెంటరెడ్డి శ్రీనివాస్, బి. బాబురావు, లాల్ మహమ్మద్, నాగేశ్వర్ రావు, నాగరాజు, అబ్దుల్, ఐయూబ్ శి. రాజేశ్వేర్రావు, రామకృష్ణ, రాహుల్ రెడ్డి, డేవిడ్, మూడ్ రమేష్, రాజకుమార్, లింగం, జై.రాజయ్య, సురేష్, వస్యా పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మల తనయుడు యుగంధర్ జన్మదిన వేడుకలు



కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి వేడుకలను లక్ష్మయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్తా హోంలో వృద్ధులు, వితంతువులు, అనాధలకు అన్నదానం నిర్వహించారు. పండ్లు, స్వీట్లు కూడా పంపిణీ చేశారు.

అనంతరం లక్ష్మయ్య మాట్లాడుతూ... తుమ్మల యుగంధర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా జీవించాలని, ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎనలేని విధంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. యుగంధర్ ప్రజల మనిషి అని అన్నారు. పండుగ వాతావరణంలో కోలాహాలంగా నిర్వహించిన తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలలో మాజీ సర్పంచ్ లకావత్ సునీత మంగీలాల్, యువజన కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకటనర్సయ్య, సంధ్య, బొంగాని సత్యనారాయణ, నల్లమోతు మురళి, పుచ్చకాయల గోపాలరావు, పోట్ల రామయ్య, తుపాకుల రమేష్, నల్లమోతు బసవయ్య, మార్తా హోం నిర్వాహకులు గుంటి శ్యామ్‌సన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## వరమ్మ కుటుంబాని పరామర్శించిన దండి



బోనకల్: ప్రభాతవార్త ఇటీవల ట్రాక్టర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డితో కలిసి మంగళవారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దండి సురేష్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వరమ్మ కుటుంబానికి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షతగాత్రులు కోలుకునేంత వరకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, జీవనభృతి కల్పించాలని కోరారు. వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకెన నవన్, చిరునోముల శాఖ కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులున్నారు

## ఆరు గ్యారెంటీలను అమలుచేయాల్సిందే



మధిరరూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయాల్సిందేనని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బోడేపూడి భవన్‌లో పూట్ల శంకరావ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందే కాంగ్రెస్ పార్టీ ఆతర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిందని విమర్శించారు. అర్హులైన పేదలందరికి పథకాలు అందేవిధంగా విధివిధానాలు ఉండాలి తప్ప అర్హులని తగ్గించే విధంగా నిబంధనలు పెట్టడం సరైంది కాదన్నారు. ఎన్నికల ముందు పేదప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలుచేయడం కోసం ఉద్యమిస్తూనే మతోన్మా దానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శీలం నర్సింహారావు, మందా సైదులు, నాయుడు శ్రీరాములు, షేక్.ఉద్దండు సాహెబ్, కుక్కా మోహన్‌రావు, వెంకటనర్సయ్య, ధనలక్ష్మి, మధు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బీమా చెక్కుల పంపిణీ



ఎర్రుపాలెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్దగోపారం సొసైటీలో అప్పులు పొంది ఇటీవల మృతిచెందిన ముగ్గురు సభ్యులకు మంగళవారం రూ.1.50లక్షల బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఎర్రుపాలెం డీసీసీబీ బ్రాంచ్ కార్యాలయంలో షేక్.బాబు, నంద్రు శ్యాంసుందర్, శీలం శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యులకు రూ.1.50లక్షలను సొసైటీ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంకు మేనేజర్ దివ్య, డైరెక్టర్ వేమిరెడ్డి వెంకటరెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్, సీఈవో వీరారెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు



ఎర్రుపాలెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సామూహికంగా భక్తలోకజన క్షేమార్థం సూర్యభాగవానుని మూలమంత్రం హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో జగన్మోహన్‌రావు, ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, అర్చకుడు ఉప్పల రాజీవ్‌శర్మ దంపతులు పాల్గొన్నారు.

## ధ్యానం వలన జ్ఞానం సిద్ధిస్తుంది



ఎర్రుపాలెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: ధ్యాన్యం వలన జ్ఞానం సిద్ధించటంతోపాటు ఆరోగ్యం మెరుగుపడుతుందని సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ కళాశాల డైరెక్టర్ దండెం అలివేలు అన్నారు. యోగాతో కూడిన ధ్యానం చేయడం వలన లాభాలు అనే అంశంపై గత నెలలో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగిరెడ్డి సౌజన్య, గోపినాయక్, ఆకుల రవికుమార్ పాల్గొన్నారు.

## బిబిసికి వారబంధి లేకుండా నీటని విడుదల చేయాలి



బోనకల్: ప్రభాతవార్త,, బిబిసి కాలువకు వారబంధి లేకుండా నీటిని విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఐదు మైనర్ కాలువలను సిపిఐ బృందంతో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. వారబంధితో బిబిసి కాలువ నుండి ఆళ్లపాడు, నారాయణపురం, కలకోట, ముష్టికుంట్ల, చిరునోముల మైనర్ కాలువల చివరి భూములలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని అన్నారు. మొక్కజొన్న వంట కంకి సమయంలో నీరు అందకపోవడంతో దిగుబడి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారబంధిలో నీరు విడుదల చేసి, నిలిపివేసి సరికి కనీసం మైనరాకాలువలోకి నీరు రానీ పరిస్థితి నెలకొనందని అన్నారు. గత పంట పత్తిసాగు సమయంలో నీరు అందక పూత, కాయ తగ్గి రైతులకు నష్టంవాటిల్లిందని అన్నారు. మైనర్ కాలువ సమీపంలో ఎక్కువశాతం కౌలురైతులే ఉన్నారని, కౌలు, పెట్టుబడి, ఎరువులు, పురుగుమందుల ధరల పెరిగి ఇప్పటికే అప్పులో ఉన్నారని అన్నారు. పంటలు ఎండితే కౌలు రైతులకు ఆత్మహత్య శరణ్యమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నీరు అందక రైతులు నష్టపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో వచ్చి రైతు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు గుంపుల జయరాజు, కాంగ్రెస్ నాయకులు పారా వెంకటమోహన్రావు, షేక్ దస్తగిరి, టిడిపి నాయకులు గొల్లపల్లి కృష్ణారావు, రైతులు కాలసాని నాగేశ్వరరావు, పారా శ్రీనివాసరావు, పారా నారాయణరావు, మరీదు రామారావు, అల్లిక శ్రీనివాసరావు, మరీదు ఉపేంద్ర, గాలి రాము తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ స్కూల్‌లో యోగా విన్యాసాలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ట్రినిటీ విద్యా సంస్థల్లో రథ సప్తమిని పురస్కరించుకుని మంగళవారం విద్యార్థులు యోగా విన్యాసాలు, సూర్య నమస్కారాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డా॥ఉజ్జిని మంజుల మాట్లాడుతూ పథ సప్తమి పురస్కరించుకుని విద్యార్థుల చేత యోగా విన్యాసాలు, సూర్య నమస్కారాలు చేయించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా, మానసిక ఉల్లాసంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన డీటీకు టీఎన్‌జీవోస్ సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



టిఎన్జీవోస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా డిప్యూటీ తాసిల్దార్ గా జాయిన్ అవుతున్నటువంటి ధనియాలు వెంకటేశ్వరరావు,గుండు రాజులు కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ వ్యవస్థ నందు డిప్యూటీ తాసిల్దారు అత్యంత కీలకమైన బాధ్యతలని, అట్టి బాధ్యతలకు వారు వన్నె తేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఇటు ప్రజలకి అటు ఉద్యోగస్తులకి అందుబాటులో ఉంటామని తెలుపుతూ.. టిఎన్జీవోస్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు గద్దల నరసింహారావు, ట్రెజరర్ పడిగ నరసింహారావు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా, గాంధీ, లింగమూర్తి, పుల్లారావు, నరసింహారావు, బిక్కులాల్, క్రాంతి, వెంకటేశ్వర్, జగపతి ,బ్రహ్మారావు, తదితరుల ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి విగ్రహా ఆవిష్కరణ

### -అలరించిన హనుమాన్ చాలిసా పరయణం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





దుమ్ముగూడెం గ్రామం వద్ద హెడ్‌లాక్స్ వద్ద నూతనంగా నిర్మించిన 18 అడుగుల శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి విగ్రహాన్ని మంగళవారం ఆశేష భక్తుల జయజయ ధ్వనల నడుమ విగ్రహా ఆవిష్కరణ జరిగింది. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బైరెడ్డి అప్పలస్వామి జ్ఞాపకర్థం వారి మనవుడు ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న దేవిశ్రీ జూయలరీ యాజమాని బైరెడ్డి గౌతమ్ సింహ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఆర్థిక సహాయంతో శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి విగ్రహాన్ని నిర్మించారు. మంగళవారం ఉదయం 10:15 నిమిషాలకు శాస్త్రావిప్తంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్ని ఆంజనేయ స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**-అలరించిన హనుమాన్ చాలిసా పరయణ**

శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా తిరుమల, తిరుపతి దేవస్థానములు, హిందు ప్రచర పరిషత్ లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ధర్మచర్య, ప్రముఖ కళకారుడు పీలక నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భద్రచలం పట్టణానికి చెందిన స్వర రఘు సుధ భజన మండలి కళకారులచే నిర్వహించిన శ్రీ హనుమాన్ చాలిసా పరియణం భక్తులను ఆలరించింది. అనేక భక్తి గీతాలను, భజనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లంగా చూడు అమ్మ " శ్రీ ముత్యాలమ్మ తల్లి"

### -జాతర రెండవ రోజు అమ్మవారిని దర్శించుకున్న భక్తులు
### -ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పాదెం వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు



దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం గ్రామంలో తరతరలుగా వెలిసి ఉన్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి



23వ జాతర రెండవ రోజు మంగళవారం భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈనెల 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు 9 రోజుల పాటు అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది. కోరిన కోరికలను తీర్చే తల్లిగా పేరు గాంచిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని సుదుర ప్రాంతాల నుండి భక్తులు దుమ్ముగూడెం గ్రామం తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకుని, తమ కుటుంబలను చల్లంగా చుడమ్మ శ్రీ ముత్యాలమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని మొక్కుకున్నారు. జాతర రెండవ అమ్మవారిని నూతన పట్టువస్త్రాములతో పూలమాలలతో అలంకరించి, దూపదీప నైవేద్యంతో మేళతాళాలు, డప్పువాయిదాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**-అమ్మవారిని దర్శించుకున్న పొదెం వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు**

శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర రెండవ రోజు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, అశ్వారవుపేట మాజీ ఏమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన వారి ఇరువురిని ఆలయ కమిటీ చైర్మన్ చొక్క గణేష్ రెడ్డి, కమిటీ సభ్యులు సదరంగా దేవాలయంలోకి ఆహ్వానించారు. పలువురు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఆలయం లో రథ సప్తమి వేడుకలు

: భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీత రామ చంద్ర స్వామి వారి ఆలయం లో రథ సప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సూర్య వంశ సంజాతుడైన శ్రీ రామచంద్ర పరబ్రహ్మ స్వామికి ఉదయం ఆలయం లో సుప్రభాత సేవ నిర్వహించి, తిరువారాధన సేవా కాలం చిత్రకూట మండపంలో అలంకారం నిర్వహించారు. అర్చకులచే ఆదిత్య హృదయం శ్రీ రామ స్తుతి పారాయణం నిర్వహించబడి అనంతరం సూర్యప్రభ వాహనం పైన రాముడి తిరు వీధి సేవ నిర్వహించారు. మరల తిరిగి సాయంత్రం దర్బారు సేవ అనంతరం చంద్రప్రభ వాహనం పైన వేదమంత్రాలతో స్వామివారు సీతా లక్ష్మణ సమేతంగా ఊరేగింపుగా వచ్చి భక్తులకు కనువిందు చేశారు ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ముగ్ధ మనోహరం గా రామయ్య నిత్య కళ్యాణం:

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సీతరామ చంద్ర స్వామి వారి దేవస్థానం లో మంగళవారం స్వామి వారి నిత్య కళ్యాణం మనోహరం గా జరిగింది. ఆలయ అర్చకులు ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామీవారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవకాలం, నిత్య బలిహరణ తదితర పూజాది కార్యక్రమాలు యధా విధిగా నిర్వహించారు. అనంతరం బేడా మండపం లో కొలువుతీరిన లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఉత్స వమూర్తులకి లకు నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లోఅధిక సంఖ్య లో దంపతులు పాల్గొని స్వామివారి నిత్య కళ్యాణం జరిపించుకున్నారుతదుపరి మూల విరాట్ లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం చేయించుకున్న భక్తులకు వైదిక పెద్దలు శేష వస్త్రాలను కళ్యాణం లడ్డూలను ప్రసాదాలను అందజేశారు.

## భీష్మ ఏకాదశి ఏర్పాట్లు

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త



8 వ తేదీ భీష్మ ఏకాదశి నాడు భద్రాచలం లో శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగే విరాట్ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణ మహోత్స వానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. 15 నుండి 20 వేల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనాతో నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. అందరికీ ఉచ్చితగా విష్ణుసహస్రనామ స్తోత్ర పుస్తకాలు అందచేస్తారు. పారాయణం పూర్తి అయ్యాక ప్రసాదం పంపిణీ చేస్తారు. గ్రౌండ్ లో జరుగుతున్న ఏర్పాట్లను ఈ రోజు కమిటీ పర్యవేక్షించింది . ఈ కార్యక్రమంలో శ్రీమాన్ మురళీకృష్ణమాచార్యులు, వేంకటా చార్యులు , చక్రవర్తి , చారుగుళ్ల శ్రీనివాస్ , తాళ్లపూడి రాము ,భద్రమారుతి నాగేశ్వరావు,అల్లం నాగేశ్వరరావు, సీతామహాలక్ష్మి ,చిట్టే లలిత, వనజమణి పాల్గొన్నారు.

## ఐఈడి పేలి ఇద్దరు జవాన్లకు గాయాలు

### హుటాహుటిన హెలికాప్టర్ రాయ్ పూర్ తరలింపు

చర్ల : పిబ్రవరి 4, ( ప్రభాతవార్త )



చత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. కూబింగ్ వచ్చే పోలీసులనే లక్షంగా చేసుకొని అమర్చిన మందుపాతర పేలి ఇద్దరు జవాన్లకు గాయాల య్యాయి. మావోయిస్టులే లక్షంగా చేసుకొని దంతెవాడ బీజాపూర్ జిల్లాల సరిహద్దులో డిఆర్జీ జవాన్లు సెర్చ్ ఆపరేషన్ చేపట్టగా ప్రమాదవశాత్తు ఈ ఘటన జరిగింది.గాయపడిన జవాన్లను వైద్య చికిత్సల నిమిత్తం హెలీకాప్టర్ సాయంతో హుటాహుడిన రాయ్ పూర్ తరలించారు.ఈ సంఘటనను బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు.

# మహిళ ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు విద్యార్థినులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ను కలిసిన మహిళా ప్రాంగణం విద్యార్థినులు

**ఖమ్మం, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :** ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా



అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాలు విడుదల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

### అక్షరాల తోవ 7వ వార్షికోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** ఈ నెల 9న ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జరుగ నున్న సుప్రసిద్ధ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఏడో వార్షికోత్సవం వాల్‌పోస్టర్‌ను ఖమ్మంలోని న్యూఐరా స్కూల్ ప్రాంగణంలో ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఐ.వి రమణారావు మంగళవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్షరాల తోవ సాహిత్య సంస్థ చేస్తున్న సేవ ఎనలేనిదన్నారు. వర్ధమాన, ఔత్సాహిక కవులను ప్రోత్సహించడం, బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేలా పాఠశాలల్లో సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. 7వ వార్షికోత్సవం సభ విజయవంతం కావాలని అభిలాషించారు. అనంతరం అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ మాట్లాడుతూ 9న జరిగే వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు.

# నేషనల్ ఓపెన్ కరాటేలో వికాస్ విద్యార్థులకు బంగారు పతకాలు

### విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ లావణ్య

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 4, ప్రభాత వార్త:** ఎ. బి. ఎన్. సి. ఓ క్లబ్ వారు " ఖమ్మం"లో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ లో వికాస్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. బంగారు పలుకాలు సాధించిన విద్యార్థులను వికాస్ స్కూల్ కరస్పాండెంట్ లావణ్య అభినందించారు. ఈ నెల 2వ తారీకున జరిగిన కరాటే పోటీలలో అండర్ 14. బాలుర, బాలికల విభాగాలలో విద్యార్థులు, టి. రిషిక్వన్, ఎస్. మోక్షశ్రీ, బి. తక్షిల్, వి.శ్రీజిత్, ఎ. శ్రీ హస్, వి. షణ్ముఖ నందన్ పాల్గొని బంగారు పతకాలు




సాధించారు.జాతీయ స్థాయిలో అనేక మందిలో పోటీపడి పతకాలు సాధించిన విద్యార్థులను, వికాస్ స్కూల్ కరస్పాండెంట్ పై. లావణ్య అభినందించారు . తమ విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఆదర్శంగా నిలవడం సంతోషదాయకం అన్నారు.




## నేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీలో ఉత్తమ ప్రతిభ

### ట్రోఫీని కైవాసం చేసుకున్న రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 4, ప్రభాత వార్త:** ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో అండర్ 14 బాలుర కటా విభాగంలో కె.ధనుష్ బంగారు పతకాన్ని , అండర్ 14 స్పారింగ్(కుమిటే) విభాగంలో పి.రామ్‌ప్రసాద్ రజత పతకాన్ని సాధించి రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు జాతీయస్థాయిలో తమ కరాటే నైపుణ్యాలను ప్రదర్శించి తిరుగులేని శక్తిగా నిలిచారు. అత్యుత్తమ ప్రదర్శనతో ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కూడా కైవసం చేసుకోవడం అభినందనీయం. పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు , కృష్ణవేణి ట్రోఫీ పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు, 14 సంవత్సరాల వయస్సు లోనే కరాటేలో నేషనల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని గెలుచుకోవటం గొప్ప విషయం అంటూ తమ పాఠశాలలో ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను అమలుపరుస్తున్నందున అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

# సీఎం, మంత్రులకు పాలాభిషేకం

### బీసీ కులగణన విజయవంతంపై హర్షాతిరేకాలు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బీసీ కులగణన విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క ,రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , బీసీ వర్గానికి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు ఖమ్మం జిల్లా ఓ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. బీసీ కులగణన విజయవంతంగా పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నిర్దేశకత్వం లో ఆయన ఆశయాలకు అనుగుణంగా వెనకబడిన కులాలు లెక్క కరెక్ట్ గా తేల్చి రాజ్య అధికారము తో సహా అన్ని విభాగాల్లోని వారి వాటా వారికి చేరాలని ఉద్దేశంతో కులగణన పూర్తి చేసినట్లు నాయకులు పాల్గొన్నారు. సోమవారం అసెంబ్లీలో



దేశవ్యాప్తంగా గణన నిర్వహించాలని కూడా తీర్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం గా ప్రతిష్టాత్మకమైన బీసీ కులగణను చేయడంతో పాటు ఆయా వర్గాల వారికి అన్ని రకాలుగా న్యాయం చేసే ప్రయత్నం చేయడం పట్ల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మేయర్ పునుకొల్లు నీరజ, ముందుగా మంత్రివర్యుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రం నిర్వహించని విధంగా కేంద్ర ప్రభుత్వం కనివిని ఎరగని రీతిలో ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన నిర్వహించడం దాన్ని అమలుపరచడం దేశ చరిత్రలో ఇది సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న గౌరవాన్ని ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టడాన్ని బీసీలు మొత్తం హర్షించదగ్గ విషయమని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రవేశపెట్టిన మంత్రి మండలికి ముఖ్యమంత్రికి గారికి డిప్యూటీ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా వీతీడి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,కార్పొరేటర్లు రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న, గజ్జల లక్ష్మీ వెంకన్న, కొప్పెర సరితఉపేందర్,పల్లెబోయిన భారతి చంద్రం,వామకూరి వెంకటనారాయణ, నగర వీతీడి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్, నగర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు నంపటం నరసింహారావు, హారికా నాయుడు,పర్వత శ్రీనివాస్, బలుసు లక్ష్మి, సందీప్,చింతల ఉపేందర్, భవాని, జ్యోతి, రమాదేవి, శ్రీనివాస్,వెంకన్న, బత్తుల వీరబాబు, దొడ్డా రామారావు, నరసింహారావు, తిరుమలశెట్టి జయప్రకాష్ విష్ణు, శివ,హరనాథ్, కృష్ణ, జాని, షేక్ పాషా, శ్రీనివాస్, శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి, సుగుణ, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## డయల్ 100కు అనవసర కాల్స్ చేయొద్దు

### జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



గ్రామీణ మండల పట్టణ నగర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అత్యవసర పరిస్థితుల మాత్రమే పోలీస్ సేవలు వినియోగించుకోవాలని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు సూచించారు మంగళ వారం ఈ మేరకు డయల్ 100 కాల్స్ వినియోగంలో అనవసరంగా ఫేక్ కాల్ చేసి ఇబ్బందులు పెట్టవద్దని కోరారు సమాజంలో పేరుకుపోయిన నేర ప్రవృత్తిని కట్టడం చేయడానికి డయల్ 100 ద్వారా ప్రజల ధన మాన ప్రాణాలు ధ్యేయంగా ఉపయోగించుకోవాలన్నారు జనవరి నెలలో 4506 కాల్స్ రాగా వాటిలో 57 కేసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వివరించారు అనుమానస్పద మహిళలపై వేధింపులు దొంగతనాలు సాధారణ ఘటనలు రోడ్డు ప్రమాదాలు మరణాల కింద వీటిని పరంలో తీసుకొని గుర్తించడం జరిగిందన్నారు కొంతమంది వ్యక్తులు డయల్ 100 ను అనవసరంగా వినియోగించుకోవడం వల్ల సమయం వృధా అవుతుందని నిత్యం పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు.




## సేల్ పీకింగ్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- మణుగూరుఓసీ మేనేజరుకు ఏఐటీయూసీ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీలో సేల్ పీకింగ్ కాంట్రాక్టు కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఏరియా కార్యదర్శి ఆదెర్ల సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఓసీ మేనేజర్ బి.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జె.రమేష్, ప్రవీణ్, సుమంత్, సారయ్య, ప్రవీణ్‌కుమార్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీపై అవగాహన సదస్సులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04 :*



ఈ నెల 13వ తేదీ వరకు లెప్రసీపై అవగాహన స్సులు గ్రామ గ్రామాన నిర్వహించాలని మణుగూరు పీహెచ్‌సీ డాక్టర్ నిషాంత్‌రావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పీహెచ్‌సీ ఆవరణలో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలను గుర్తించి అల్బాండాజోలు డాబ్లెట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో గొంది వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీజీపీఈఏ డైరీ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04 :*

భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) చీఫ్ ఇంజనీరు బి.బిచ్చన్న చేతులమీదుగా మంగళవారం టీజీపీఈఏ (తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్) డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ లు రమేష్‌బాబు, టి.శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు శ్రీనివాసరెడ్డి, రవిప్రసాద్, రవితేజ, రాము, వెంకటేషన్, మహేష్, నరేష్, సాయిరాం, రషీద్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలి

**- ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్రప్రభుత్వం**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04 :*



కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్నిహామీలను అమలుచేయాలని, కేంద్రప్రభుత్వం ప్రజలు హర్షించదగిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు అన్నారు. మంగళవారం మణుగూరు పట్టణంలో ఆపార్టీ మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను బీజేపీప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రజలందరూ హర్షిస్తున్నారని, బడ్జెట్‌ను స్వాగతిస్తూ ప్రధాని నరేంద్రమోదీకి పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ప్రభుత్వానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడం చేతకావడంలేదని, కేంద్రప్రభుత్వ బడ్జెట్‌పై బురదజల్లుతూ నిరసన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు పి.భిక్షపతి, ఇ.వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రమేష్, లక్ష్మీదేవి, రవికుమార్‌గౌడ్, వీర మధుసూదన్, దుర్గారావు, చందర్‌రావు, వెంకటేశ్వర్లు, హేమశ్రీ, రామచంద్రయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జనంకోసంమనం ఆర్థికసహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04 :*




మణుగూరు పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన కారం సీతారాములు అనేవ్యక్తి ప్రమాదవశాత్తూ కరెంటు స్తంభంపై నుంచి పడి తీవ్రంగా గాయాలై ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో వైద్యఖర్చుల నిమిత్తం జనంకోసంమనం స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రూ.15వేల నగదు, 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ గూడూరు కృష్ణారెడ్డి, సభ్యులు కొండా మురళీ, పూనాటి పాపయ్య, నారా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో టాలెంట్‌ను ప్రదర్శించాలి

**- క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం**

**- మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04 :*

యువత క్రీడల్లో తమ ట్యాలెంట్‌ను ప్రదర్శించాలని, మణుగూరులో ఐపీఎల్ తరహా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని సీఐ ఎస్.సతీష్‌కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా ఓల్డ్ స్టోర్స్ వద్దగల గ్రౌండ్‌లో(నేతాజీ సుభాష్‌చంద్రబోస్ మైదానం) ఆక్షన్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో ఆరోగ్యంగా ఉంటాని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సమానమని రెండింటినీ సమానంగా స్వీకరించాలన్నారు. తొలుత టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసి నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్‌షరీఫ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్, సెక్రెటరీ మార్తి శ్రీనివాసరావు, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ వాకర్స్ సభ్యులు భద్రు, ఏలియా, ఓంశక్తి సురేష్, టోర్నీ నిర్వాహకులు ఉమా మాస్టర్, బేతమల్ల శశికిరణ్, రంజిత్, నాగరాజు, సతీష్, ఎంపైర్లు జానీ, బుస్సా వంశీ, లాల్, జీవన్, సతీష్‌రెడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## రామయ్య ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

*అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 04*



పరోపకారం చేసే గుణాలు కొందరిలో సహజంగా వస్తాయి. సంపాదించిన సొమ్మును దానంగా ఇవ్వాలంటే, ఎంతో పెద్ద మనసు ఉండాలి. అలాంటి పెద్ద మనసు ఉన్న వ్యక్తే మొండికుంట గ్రామానికి చెందిన కందిమల్ల సత్యనారాయణ రెడ్డి. తనకు జన్మనిచ్చి, ఖండాంతరాల్లో ఎంతో ఎత్తుకు ఎదిగేందుకు ఊతమిచ్చిన ఊరికి ఉపకారిగా,తిరిగి ఎంతో కొంత ఇవ్వాలన్న సంకల్పంతో ముందుకొచ్చిన మహాదాత ఆయన. మొండికుంటలో నూతనంగా నిర్మితమవుతున్న రామాలయ నిర్మాణం గురించి తెలియగానే విశాలమైన మనసుతో సువిశాల మండప నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తను చదువుకున్న బడికోసం,ఊరి ఆసుపత్రి కోసం, వృద్ధాశ్రమం కోసం, వైకుంఠదామం, పంచాయితీ భవనం వద్ద ప్రతిష్టించిన విగ్రహాల కోసం తన వంతు సహాయాలు అందించి ఊరు పై తనకున్న ప్రేమను చూపారు. ఇపుడు ఆర్థిక పరమైన ఇబ్బందుల వల్ల గుడి ప్రతిష్టాపన కార్యక్రమం కొంతమేర ఆలస్యం అవుతుందని తెలుసుకొని ప్రతిష్టాపన మహోత్సవాన్ని నిర్వహించే బాధ్యతను,భారాన్ని భుజానికి ఎత్తుకున్నారు. యాగశాల నిర్మాణం, వేద పండితులు నిర్వహించే యజ్ఞ యాగాదులు, ధ్వజస్తంభ ప్రతిష్ట, శ్రీ సీతారాముల వారి మహా ప్రతిష్టాపన, మహా అన్నదానం ఇలా 5 రోజుల పాటు జరిగే అన్ని కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలంటే దాదాపు 15 లక్షల రూపాయల వరకు నిధులు అవసరమని ఇంత భారీ మొత్తం వెచ్చించి ఈ క్రతువు పూర్తిచేసేందుకు ఊరంతా పండుగ చేసేందుకు నేను ఉన్నానంటూ మళ్లీ ముందుకు వచ్చారు సత్యనారాయణ రెడ్డి. తన నిర్ణయాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం ఆలయ కమిటీ నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన ప్రకటించారు. గుడి నిర్మాణానికి, ప్రతిష్టాపన మహోత్సవానికి మూడింట ఒక వంతు నిధులు తనే ఇస్తూ ఈ మహత్కార్యం నిర్వహించ తలపెట్టిన ఆయనకు మొండి కుంట గ్రామస్థులు ధన్యవాదములు తెలిపారు.అతి త్వరలో మొండికుంట గ్రామం లో శ్రీ సీతారాముల ప్రతిష్టాపన పండుగ చేసేం దుకు నడుం బిగించిన ఆ శ్రీమంతుడి సంకల్పానికి గ్రామం తరపున జయ జయ ద్వానాలు పలుకుదాం అని ఆలయనిర్మాణ కమిటి సభ్యులు అన్నారు.

## ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరు గినజనుల హత్య

*చర్ల : పిబ్రవరి 4 ( ప్రభాతవార్త )*





చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా తెర్రం పొలీస్ స్టేషన్ పరిధిలోని బుడ్గి చెరువు గ్రామానికి చెందిన ఇద్దరు గిరిజనులను పొలీస్ ఇన్ఫార్మర్ నెపంతో మావోయి స్టులు హత్యచేసారు.తలాబ్ పారా బుడ్గి చెరు గ్రామానికి చెందిన కరం రాజు నయాపార బుడ్గి చెరు గ్రామానికి చెందిన మాడ్వి మున్నా మావోల దళాల గురించి పొలీసులకు సమాచారం ఇస్తున్నారన్న కారణంతో హత్యచేసామని వీరిలాగే మరికొందరు కూడా ఉన్నారని పద్ధతి మార్చుకోకపోతే శిక్ష తప్పదని జేగురుగొండ ఏరియా కమిటీ పేరిట వెలసిన లేఖలో హెచ్చరించారు.

## రైలు బోగిలో పొగలతో నిలిచిన రైలు ఇబ్బందులు పడ్డ వాహదారులు

కారేపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

కొత్తగూడెం నుంచి డోర్నకల్ వైపు వెళ్తున్న బొగ్గు లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు బోగిలో పొగలు వచ్చి రైలు గేటు సమీపంలో నిలిపివేసిన ఘటన మంగళవారం కారేపల్లి లో జరిగింది. రైల్వే సిబ్బంది తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం నుంచి డోర్నకల్ వైపు వెళ్తున్న వగ్గులోడుతో ఉన్న గూడ్స్ రైలు ఓ భోగిలో పొగ రావడంతో.. ఇల్లందురోడ్‌లోని రైల్వే గేట్ వద్ద ఉన్న గేట్ మెన్ గమనించి కారేపల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ కు సమాచారం అందించాడు. స్టేషన్ మాస్టర్ లోకో పైలట్ ను అప్రమత్తం చేయడంతో ఆ రైలు ను పేరుపల్లి రైల్వే గేటు దాటి సిగ్నల్ వద్ద నిలిపివేశారు. సాంకేతిక లోపంతో కారణంగా భోగిలో పొగ వచ్చిందని తెలుసుకున్న రైల్వే అధికారులు దానిని సరిచేశారు. గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైలు ముందు కదిలింది. ఇంటర్నల్ లాక్ సిస్టం కారణంగా ఆరగంట సేవుపేరుపల్లి, ఇల్లందు రైల్వే గేట్లు తెరుచుకోకపోవడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

## బాలుర క్లైంగిక వేధింపుల ఘటనలో ముగ్గురిపై కేసు

కారేపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

బాలురపై క్లైంగిక వేధింపుల పాల్పడిన ఘటనలో కారేపల్లి మండలం రేలకాయలపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ భూక్య వెంకటేశ్వర్లు తో పాటు హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఏటీడబ్లూవో జహీరుద్దీన్ లపై పై కేసు నమ్మోదైంది. రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ బీ.వెంకటేశ్వర్లు ఇటివల ఆశ్రమ పాఠశాలలో ఉంటూ బాలురపై క్లైంగికంగా (హోమియో సెక్స్) వేధింపులకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని హెచ్‌ఎం ఎన్.శ్రీనివాసరావుకు బాధిత విద్యార్థులు పిర్యాదు చేయగా ఆయన ఏటీడబ్ల్యూవో జహీరుద్దీన్‌కు సమాచారం ఇచ్చారు. దీనిపై ఏటీడబ్ల్యూవో జహీరుద్దీన్ విచారణ చేయగా విచారణ నివేదిక ఆధారంగా డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వర్లు ను పీవో సస్పెండ్ చేశారు. డిప్యూటీ వార్డెన్‌పై బాధిత బాలుడి తండ్రి కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వర్లుపై కేసు నమ్మోదైంది. ఈ క్లైంగిక వేధింపుల ఘటనలో పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారని ఏ2 గా హెచ్‌ఎం ఎన్.శ్రీనివారరావు, ఏ3గా ఏటీడబ్ల్యూవో జహీరుద్దీన్ లపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



చంద్రుగొండ ప్రభాతవార్త

ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి సమయంలో బిఆర్ఎస్ నాయకులను బలవంతంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం ఇది ముమ్మాటికి అప్రజాస్వామిక పాలనే నని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆరోపించారు.. మంగళవారం అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ సోమవారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో వారిని విడిచి పెట్టారు. దీనిపై బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పోలీసు వారిని అడ్డుపెట్టుకొని అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నదని. ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూస్తుందని. ఇది ముమ్మాటికి రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మేడా మోహన్ రావు, చంద్రగొండ పట్టణ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా అధ్యక్షుడు వంకాయలపాటి బాబురావు, ఉన్నారు.

## బెల్టు షాపులపై పోలీసుల మెరుపు దాడులు..

చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మున్సిపాలిటీలోని తంగడపల్లి రోడ్డులో అక్రమంగా బెల్టు షాపులో మద్యం విక్రయిస్తున్న ఇంటిపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. సిఐ నమ్మదకుమార్ ఆదేశాల మేరకు తంగడపల్లి రోడ్డులో గల అంతటి అండాలు ఇంటిపై దాడులు నిర్వహించగా అక్రమంగా నిల్వ చేసిన 3 ఓసి ఫుల్ బాటిల్స్, ఆరు కెఎఫ్ లైట్ బీర్లు స్వాదీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

## మండలంలో ఐదు ఎంపిటిసి స్థానాలు

ఆళ్లపల్లి ఫిబ్రవరి 04 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గతంలో నాలుగు ఎంపీటీసీ స్థానాలు ఉండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నాలుగు ఎంపీటీసీ స్థానాలకు ఒక ఎంపీటీసీ కలిపి ఐదు ఎంపీటీసీ స్థానాలు అమలు చేయడం జరిగిందని స్థానిక ఎంపీడీవో డి శ్రీను అన్నారు. మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో నాలుగు ఎంపీటీసీల స్థానాలే ఉండేవని ఇప్పుడున్న తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఉన్న గ్రామ పంచాయతీలను ఐదు ఎంపీటీసీ స్థానాలలో ఏర్పాటు చేయడం జరిగిందని మర్కోడు అడవిరామారం గ్రామ పంచాయతీలు ఒక ఎంపీటీసీగా అళ్లపల్లి దొంగతోగు కలిపి ఒకఎంపీటీసీగా నడిమిగూడెం పాతూరు బోడాకుంట కలిపి ఇంకో ఎంపీటీసీగా రాఘుపురం రామంజి గూడెం పెద్ద వెంకటాపురం కలిపి ఎంపీటీసీగా అనంతోగు రాయిపాడు ఎంపీటీసీగా 12 గ్రామ పంచాయతీలను మొత్తం ఐదు ఎంపిటిసి స్థానాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఇది ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం నిబంధనల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రజలు వివిధ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అందరికీ తెలియజేస్తున్నామని వారన్నారు.

## జిల్లా రైతులకు మునగ, పామ్ ఆయిల్, కూరగాయల సాగు పై అవగాహన

టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలం 9వ మైలుతండాలో కృషి విజ్ఞాన కేంద్రము, వ్యవసాయ శాఖ సంయుక్తముగా రైతులకు మునగ, పామ్ ఆయిల్, కూరగాయల సాగు పై మంగళవారం అవగాహన కార్య క్రమము నిర్వహించారు. ఈ కార్య క్రమములో రైతుకు లాభదాయకమైన, మేళుకువలు యాజమాన్య పద్దతులు, తక్కవ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చే విదంగా పలు సలహాలు, సూచనలు, మార్కెట్ లో డిమాండ్ వున్న పంటలు పండియడం వంటి అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కె వి కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, ఇల్లందు డివిజన్ ఏడిఏ లాల్ చంద్, శాస్త్రవేత్త బి. శివ, మండల వ్యవసాయాదికారి అన్నపూర్ణ పాల్గొని పలు క్షేత్రాలు సంయుక్తంగా సందర్శించి సలహాలు సూచనలు రైతులకు తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించుకుందాం

టేకులపల్లి, ప్రభాతవార్త:

వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకుందామని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య కిషోర్ సింగ్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం టేకులపల్లిలో జరిగిన టిపిటిఎఫ్,టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఐక్య సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గత ఆరు సంవత్సరాల కాలంలో అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయుల పక్షాన నిలబడి నిరంతరం విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో తమ గొంతును వినిపించారని, నిజాయితీగా, నిబద్ధతగా ఉపాధ్యాయుల పక్షాన నిలబడ్డారని తెలిపారు. విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల కోసం కృషి చేశారని, మోడల్ స్కూల్ లలో ఉపాధ్యాయుల బదిలీలు, సర్వీస్ రూల్స్ కొరకు,010 హెడ్ లో వేతనాల అమలుకు కృషి చేశారని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సంబంధించిన 12 నెలల వేతనాలు, ప్రసూతి సెలవుల మంజూరీ చేయించారని, కేజీబీవీ, ఐటీడీఏ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యులరైజేషన్, మినిమం బేసిక్ పే కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. 2020 పిఆర్సిలో కాంట్రాక్టు ఉపాధ్యాయ, ఉద్యోగులకు 30 జీతాల పెరుగుదలకు కృషి చేశారని తెలిపారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి వరలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి డి.హరి, మండల కార్యదర్శి బి.వీరన్న పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక నిల్వల పట్టివేత



ములకలపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

మండలంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను రెవెన్యూ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. మండల పరిధిలోని ఆనందపురం గ్రామంలో రిసార్ట్ వెనుక భాగంలో అక్రమ ఇసుక నిల్వలు ఉన్నాయని విశ్వసనీయ సమాచారం మేరకు తహశీల్దార్ జి పుల్లారావు ఆదేశాల మేరకు గిర్దావర్ బదావత్ భద్రు దాడి చేశారు. అక్రమ ఇసుకను గుర్తించి సీజ్ చేసి తహశీల్దార్ కార్యాలయానికి ఇసుకను తరలించారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## లక్కినేని సురేందర్ అరెస్ట్..

టేకులపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

టేకులపల్లి మండలానికి చెందిన బేతంపూడి పిఎసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ రావు ను అరెస్టు చేసి సోమవారం 14 రోజులు రిమాండ్ కు తరలించినట్లు టేకులపల్లి ఎస్సై పి సురేష్ తెలిపారు.రైతులకు ఓ కంపెనీ ద్వారా మధ్యవర్తిగా ఉండి మొక్కజొన్న విత్తనాల ఇచ్చిన కేసులో భాగంగా రైతులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఫిబ్రవరి 17 వరకు రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సంస్థ గతంగా పార్టీని నిర్మాణం చేయాలి

ఇల్లందు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు తెలిపారు. హైదరాబాదులో ఇల్లందుకు చెందిన టిడిపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందులో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి స. పార్టీ నూతనంగా తీసుకొచ్చిన క్లస్టర్ విధానాలపై కార్యకర్తలు, నాయకులకు అవగాహన కల్పించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయాలన్నారు. ఆయనను కలిసిన వారిలో ఇల్లందు నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, నాయకులు చందావత్ రమేష్, నరసన్న తదితరులు ఉన్నారు.

## మట్టికూలి వ్యక్తి మృతి

ఇల్లందు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



పట్టణంలోని సింగరేణి బైపాస్ రైల్వే గేట్ సమీపంలో గల స్థలంలో సోమవారం 24 ఏరియాకి చెందిన పల్లపు ఎల్లయ్య (38) సైజు రాయి తొలుస్తుండగా అకస్మత్తుగా పైకప్పు కూలి తీవ్రంగా గాయపడ్డాడు. పక్కనే ఉన్న తోటి వారు చూసి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలకు, కాలుకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఎల్లయ్య మంగళవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళం

సత్తుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

సత్తుపల్లి మున్సిపాలిటీలోని ద్వారకాపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకొచ్చి ఆలయ కమిటీ బాధ్యులకు విరాళాలు అందిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఆలయ కమిటీ బాధ్యులకు గరిడేపల్లి నాగార్జున భార్య వెంకటేశ్వరమ్మ చిరంజీవులు సాయి మణికంఠ అపర్ణ ( స్వర్గీయ అన్నపూర్ణ జ్ఞాపకార్థం ) వీరయ్య కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి రూ58,116 లు విరాళంగా సమర్పించారు. అదేవిధంగా ఆలయం లోని గర్భాలయంలో స్వామి వారి పాదాలు కింద రాతి పీఠం ఏర్పాటు చేసేందుకు రూ25,116 లు విరాళాన్ని అనుమోలు సురేష్ కుమార్ దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు అందేయడం జరిగింది. ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చి విరాళాలు అందించిన పై దాతలకు వారిని వారి కుటుంబ సభ్యులను వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ దేవాలయ నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి ప్రతిష్ట కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ ఆలయ కమిటీ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ దాతల కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రములతో పై దాతలు సత్కరించటం జరిగింది.


## రేపు శ్రీసాయిబాబ ధ్యాన మందిర వార్షికోత్సవం

దమ్మపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

రేపు అనగా 6వ తేదీ గురువారం మండల కేంద్రం మ్మపేటలో గల శ్రీ సాయిబాబ ధ్యాన మందిర కమిట 30వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు మందిరంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉదయం ప్రభాత సేవ, ఉదయ హరతి, పాలతో అభిషేకం, మద్యాహ్నాహారతి, సంధ్యా హరాతి, దీపోత్సవం, సత్సంగం, పల్లకీ సేవ, పవళింపు సేవ జరుగుతాయని అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా స్వామి సన్నిధిలో మద్యాహ్నం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని భక్తులు విరివిగా పాల్గనాలని కమిటి కోరారు.

## వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ సద్వినియోగం చేసుకోండి

ఎదమ్మపేట,ఏజెన్సీ ,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



భారతీయ స్టేట్ బ్యాంక్ వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని రూ: 2 వేల ప్రీమియంతో రూ : 40 లక్షల ప్రమాద బీమా కల్పించనున్నట్లు భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ సైదులు తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఈ పథకాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు.18 నుండి 65 సంవత్సరాల వయసు గల బ్యాంకు పొదుపు ఖాతా దారులకు అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలు, కరెంట్ షాక్, వరదలు, భూకంపం, పాము, తేలు కాటు మరణాలకు భీమా వర్తిస్తుందని రూ : 1000 లతో రూ : 20 లక్షలు, రూ : 2000 లతో 40 లక్షలు వ్యక్తిగత ప్రమాద బీమా లభిస్తుందని భారతీయ స్టేట్ బ్యాంక్ లో పొదుపు ఖాతాదారులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ సైదులు తెలియజేశారు.

## విద్యుత్‌ఘాతానికి గురై వ్యక్తికి గాయాలు

ములకలపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తికి గాయాలైన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వేముకుంట గ్రామానికి చెందిన కోంద్రు నరేష్ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కాగా విద్యుత్‌శాఖ అధికారులకు సహాయకుడిగా వెళుతుంటాడు. ఈక్రమంలో గత రెండు రోజులుగా మండలంలోని సీతారామపురం పంచాయతీలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండగా విద్యుత్‌శాఖ మరమ్మత్తులు చేపట్టింది. ఆ మరమ్మత్తులకు వెళ్ళిన నరేష్ విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్‌పై నిలబడి మరమ్మత్తు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురయ్యాడు. గాయపడ్డ నరేష్‌ను వెంటనే చికిత్స నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం.

## మద్దులపల్లిలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



కామేపల్లి సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దులపల్లి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను మంగళవారం దగ్ధం చేశారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీనులు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రాన్ని అవమానపరిచినట్లుగా ఉందని, ఉపాధి హామికి సరిపడా నిధులు కేటాయించలేదని, రైతాంగానికి కూడా సరిపడా బడ్జెట్ లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్ని అవమానపరిచిన్నట్లు కేంద్ర బడ్జెట్ ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అడప రామనాథం, సకినాల శ్రీను, సైదులు, గుగులోతు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గండుగులపల్లిలో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



దమ్మపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు మండలంలోని గండుగులపల్లిలో మంగళవారం ఘనంగా జరిగాయి. యుగంధర్‌ను కలిసేందుకు పలువురు నాయకులు, కార్యకర్తలు వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ క్రమంలో అభిమానుల సమక్షంలో తుమ్మల యుగంధర్ కేక్ కట్ చేశారు. దమ్మపేట యూత్ అధ్యక్షులు కాక రమేష్ యుగంధర్‌ను కలుసుకొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యల అచ్యుతరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సత్య ప్రసాద్, ఎర్రా వసంతరావు, కెవి, మడకం రాజేష్, కాసాని నాగ ప్రసాద్, దొడ్డ ప్రసాద్ తదితరులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## కాసాని ఐలయ్య, భద్రయ్యల సంస్మరణ సభ



దమ్మపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కామ్రేడ్ కాసాని ఐలయ్య, మట్టూరి భద్రయ్యల సంస్మరణ సభను నిర్వహించారు. ఈక్రమంలో స్థానిక సుందరయ్య భవన్‌లో వారి చిత్రపటాలకు నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాసాని ఐలయ్య, భద్రయ్యలు తమ జీవిత పర్యంతం రైతులు, కార్మికులు, కష్టజీవుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని అన్నారు. కాబట్టే వారు ధన్యజీవులయ్యారని అన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా తాను నమ్మిన సిద్ధాంతం కోసం సొంత ప్రయోజనాలు సైతం పక్కన పెట్టి ఎన్నో ఉద్యమ పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పిట్టల అరుజనరావు, మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మీనారాయణ, కె జ్యోతి, కృష్ణవేణి, నాగమణి, మంగ, నిర్మల, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పేట కాంప్లెక్స్‌లో ప్రారంభమైన బాల్‌మేళ

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

అశ్వారావుపేట కాంప్లెక్స్‌లో స్థానిక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బాల్‌మేళ 2025 కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎంఇఓ పి ప్రసాదరావు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పి హరితలు ప్రారంభించి మాట్లాడుతూ అక్షరాస్యత, సంఖ్యాశాస్త్ర పునాది కార్యక్రమం ద్వారా విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రదర్శించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతిస్మాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం బాల్‌మేళ అని అన్నారు. దీని ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయచ్చన్నారు. గణితం భాషా సామర్థ్యాలను ఇక్కడ సామూహికంగా ప్రదర్శిస్తారని విద్యార్థులకు ఇది ఆటవిడుపుగా కాక వారి ప్రతిభా ప్రదర్శనకు కేంద్రంగా ఉంటుందని అన్నారు. నేటి నుండి 11వ తేదీ వరకూ కాంప్లెక్స్‌లోని పలు ప్రాథమిక పాఠశాలల్లో ఈ బాల్‌మేళ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిభకనబర్చిన




## .టిటిఎఫ్ బలపరిచిన ఎంఎల్‌సినే గెలిపిద్దాం

దమ్మపేట రూరల్, పిబ్రవరి4, ప్రభాతవార్త :

ఈ నెల 27 వతేదీన జరగబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం బలపరుస్తున్న ఎంఎల్‌సి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి, దమ్మపేట మండల అధ్యక్షులు హనుమంతు పిలుపునిచ్చారు. అ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యారంగంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలపట్ల అవగాహన కలిగిన విద్యావేత్త అలుగుబెల్లి నర్సిరెడ్డి కావడంచేత మరొకసారి ఆయనను శాసనమండలికి పంపించాలని ఉపాధ్యాయులను కోరారు. 2019 నుండి విద్యారంగ సమస్యలను శాసనమండలిలో ఉపాధ్యాయ గొంతుకగా ,నీతి నిజాయితీలతో క్రమబద్దుడై శ్రమించారని తెలిపారు. పోరాటాలకు పేరొందిన పోరాట చరిత్ర కలిగిన ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏదైనా ఉందా అంటే కేవలం అది టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఒక్కటే అని గుర్తు చేశారు. ఈ ఫెడరేషన్ నుండి శాసనమండలి ఎన్నికల బరిలో విద్యావేత్త కేటగిరిలో మొదటి ప్రాధాన్యత ఓటును ఉపాధ్యాయులందరూ అలుగుబెల్లికి వేసి బలపరచాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జోగారావు, రమణ,పెంటయ్య,మల్లేష్, కార్యవర్శులు శ్రీరామ్మూర్తి,బాలకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ట

దమ్మపేట రూరల్, పిబ్రవరి4, ప్రభాతవార్త :

శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి , గాయత్రీమాతా,నవగ్రహ విగ్రహాలు,సుబ్రహ్మణ్య,దుర్గాదేవి, ద్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో నేటి నుండి వైభవంగా నిర్వహిస్తున్నట్లు భక్తబృంధం కమిటీ తెలిపారు. నేడు ఉదయం 8 గంటలనుండే గ్రామతోరణం మొదలుకొని గణపతి పూజా, పుణ్యాహవచనాలతో ప్రతిష్టా కార్యక్రమాలు చేపడుతున్నట్లు గ్రామపెద్దలు పేర్కొన్నారు. వరుసగా 5,6,7 తేదీలలో ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు విగ్రహాలకు నిర్వహిస్తారు. తదుపరి 7 వతేదీ ఉదయం 10గంటల 48 నిమిషాలకు శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం జరుపుబడుచున్నదని గ్రామస్థులు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి తాళ్ళాయిపాలెం కోటిలింగ శైవక్షేత్ర ఫీఠాధిపతులు శివస్వామి భారతిధర్మ ముక్యఅతిథులుగా హాజరుకానున్నారు. ప్రతిష్టాచార్య బ్రహ్మ శ్రీ వెల్లటూరి ప్రసాదాచారి విగ్రహప్రతిష్ట చేయనున్నారు. గ్రామస్థులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నారు.

## యుటిఎఫ్ శాసన మండలి అభ్యర్థిని గెలిపించండి



అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

ఈనెల 27న జరగబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో టిపిటిఎఫ్ బలపరుస్తున్న టిఎస్‌యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని పిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె మాధవరెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలో ప్రచారం నిర్వహించగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపట్ల వాటి పరిష్కారం పట్ల స్పష్టమైన అవగాహన ఉన్న వ్యక్తి అని, 2019 నుండి శాసనమండలిలో ఉపాధ్యాయుల గొంతుకగా నిరంతరం పనిచేశారని అన్నారు. శాస్త్రీయ దృక్పదం, నిజాయతీ, నిబద్ధత కలిగి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం శ్రమించారని అన్నారు. కావున ఆయనను ఆదరించి తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటుతో నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు.

# మండలంలో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలి

**రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు**

**ఆదేశించిన కొనుగోలు లేదు రైతులు నిరసన**

వైరా,ఫిబ్రవరి04,(ప్రభాతవార్త):

వైరా మండలంలో విప్పలమడక, సిరిపురం గ్రామాల్లో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసూనత రైతులు నిరసన వ్యక్తం చేశారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, మంత్రులు ప్రకటించిన అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం వైరా మండలం విప్పలమడక గ్రామంలో ధాన్యం రాసులు వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులు జనవరి31 వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది చివరి తేది గడువు కంటే నాలుగు రోజుల ముందుగానే కొనుగోలు నిలుపుదల చేశారని





అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లు ఆలస్యం కావడం వలన వరి కోతలు జనవరి రెండో వారంలో కూడా జరిగాయని అన్నారు. మిగిలిన ధాన్యం కొనుగోలు సమస్యపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడినద, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ దృష్టికి రైతులు తీసుకొచ్చారు అని ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అధికారులను రెవెన్యూ మంత్రి ఆదేశించిన ధాన్యం కొనుగోలు జరగడం లేదని అన్నారు. మరో వారం రోజులు ధాన్యం కొనుగోలు గడువు ఇచ్చినట్లయితే కొనుగోలు కేంనరదాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు జరగడం లేదని అన్నారు. మరో వారం రోజులు ధాన్యం కొనుగోలు గడువు ఇచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు పూర్తవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్‌లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్‌పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంది, షేక్ జానిమియా, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, రుద్రాక్షల వెంకటయ్య, దేవభక్తిని అర్జున్‌రావు, భద్రయ్య, మురళి, సాంబశివరావు, రామారావు, పుల్లారావు, రైతులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### ప్రమాదకరంగా మారిన రహదారి మూల మలుపు

### ప్రమాద సూచికలు విస్మరించిన ఆర్ అండ్ బి



కారేపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలు రోజుకు ఎక్కడో ఒకచోట జరుగుతున్న క్రమంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర గాయాల పాలు కావడం తరచూ వార్తలు వింటూం అయితే రహదారి మార్గాల్లో ప్రమాదాలు పొంచి ఉన్నచోట ఆర్ అండ్ బి శాఖ పలు సూచిక బోర్డులను ఏర్పాటు చేయవలసి ఉండగా వాటిని పూర్తిగా విస్మరించడం నేడు ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం కారేపల్లి డోర్నకల్ ప్రధాన రహదారి మార్గంలో అనేక మూలమలుపులు ప్రమాద భరితంగా ఉన్నాయి. ఎదురుగ వచ్చిన వాహనాలు సమీపంకు వచ్చేంత వరకు కూడా కనిపించనంతగా ఉన్నాయి. అయితే తరచుగా జరిగే ప్రమాదాల వల్ల అనేక మంది గాయాలకు గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు ఈ మార్గంలోనే గత కొన్ని సంవత్సరాల క్రితం వీటి రహదారి ఏర్పాటు చేసిన పలు ప్రాంతాల్లో అసంపూర్తి పనులు ఉండటం ప్రమాదాలకు నిలువలుగా మారాయి ఇకపోతే కారేపల్లి సంత నుండి బుగ్గ వాగు సమీపం వరకు చుట్టూ సర్కార్ తుమ్మ చెట్లు రోడ్డును కమ్మి వేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బందికరంగా మారింది ఈ ప్రాంతంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ఆర్ అండ్ బి శాఖ మాత్రం ప్రేక్షక పాత్ర వహించడం మామూలు అయిపోయింది ఇప్పటికైనా. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు మూల మలుపుల వద్ద సూచిక బోర్డు ఏర్పాటు తోపాటు పెండింగ్ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## గన్నవరంలో ఆయిల్ ఫామ్ పంటను సందర్శించిన శాస్త్రవేత్తలు



వైరా,ఫిబ్రవరి04,(ప్రభాతవార్త):

కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రవికుమార్ ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ వి.చైతన్య, మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి సైదులు వైరా మండలంలోని గన్నవరం గ్రామం నందు ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించి పంటను ఆశించిన చీడపీడల నివారణకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఆయిల్ ఫామ్ ప్రస్తుతం ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల ఆయిల్ ఫామ్ చెట్లను మొవ్వ కుళ్ళ తెగులు ఆశించినట్లుగా గమనించడం జరిగింది. తెగులు యొక్క లక్షణాలు పువ్వు ఆకు మొదట పసుపు పచ్చగా మారి క్రమేణా గోధుమ రంగులోకి మారుతుంది. తెలుగు సోకిన పువ్వు ఆకులు కుళ్ళిఓయి క్రమేణా మొదలు నుండి వేలాడుతాయి. పువ్వు ఆకు మొదలులోని కణజాలం పూర్తిగా కుళ్ళడం వలన పువ్వు ఆకును లాగినప్పుడు సులభంగా ఊడి వస్తుంది. కుళ్ళిన పువ్వు నుండి దుర్వాసన వస్తుంది. యాజమాన్యం తెలుగు సోకిన పువ్వు భాగాన్ని లాగి కుళ్ళిన భాగాన్ని తీసివేయాలి. దాని మీద కార్బెండిజమ్ 20 గ్రాములు 100 మిల్లీ లీటర్ల నీటికి కలిపి పలుచటి ముద్దగా లాగా చేసి పూయాలి. దీంతో పాటు మోనోక్రోటోఫాస్ ఒక మిల్లీ లీటర్ నీటికి కలిపిన ద్రావణాన్ని తెలుగు సోకి శుభ్రపరిచిన పువ్వు భాగంలో పూయడం వలన పురుగులు ఆశించకుండా అరికడుతుంది.

## నూతన సిబ్బందికి సన్మానం

వైరా,ఫిబ్రవరి04,(ప్రభాతవార్త):



వైరా వైద్య విధాన పరిషత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, నూతనంగా ఎన్నికైన టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ వైద్య విధాన పరిషత్ డిసిహెచ్.రాజశేఖర్‌గౌడ్, పిహెచ్‌సి వైద్యాధికారి ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరు శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు కరణ్‌సింగ్, వైద్య విధాన పరిషత్ డాక్టర్ బాలు, వైరా యూనిట్ అధ్యక్షులు టి.ప్రవీణ్, కార్యదర్శి డి.అనంతరాములు, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగస్థులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం

వైరా,ఫిబ్రవరి04,(ప్రభాతవార్త):




వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైరా గర్ల్స్ హైస్కూల్ నందు పదో తరగతి విద్యార్థినిలకు 70 మందికి లయన్ మిట్టపల్లి నాగేశ్వరరావు, అరుణ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని అల్పాహారం అందించారు. అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాల గర్ల్స్ హైస్కూల్ నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు క్రమం తప్పకుండా లయన్స్‌క్లబ్ ద్వారా అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మరికంటి రాంగోపాల్, స్కూల్ హెడ్ మాస్టర్ సిహెచ్‌వి.మల్లీశ్వరి, టీచర్స్ గాయత్రి, సరళ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



వైరా,ఫిబ్రవరి04,(ప్రభాతవార్త):

భారతీయ జనతా పార్టీ వైరా అర్బన్ మండలం అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సన్నచిన్నకారు రైతులకు, చిన్న మధ్యతరగతి ఉద్యోగులకు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలాగా రూ.12లక్షలలోపు టాక్స్ బెనిఫిట్‌ను కలిగిస్తూ వీధి వ్యాపారులకు రూ.10వేల నుండి రూ.30వేల వరకు పెంచుతూ కిసాన్ క్రెడిట్ కార్డు లిమిట్‌ను రూ.3లక్షల నుండి రూ.5లక్షల వరకు పొడిగించి అన్ని వర్గాల ప్రజలకు స్వయం సంవృద్ధి కలిగేలా బడ్జెట్‌ను తీర్చిదిద్దిన కేంద్ర ఆర్థిక శాఖమంత్రివర్యులు నిర్మల సీతారామన్‌కి, అందుకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు రామారావు, మాదినేని సత్యనారాయణ, మెరుగు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి..

కారేపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ఫిబ్రవరి 15వ తేదీన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవుదినంగా ప్రకటించాలని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ సింగరేణి మండల అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్ డిమాండ్ చేశారు కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూ. గత సంవత్సరం ఫిబ్రవరి 15న స్పెషల్ క్యాజువల్ లీవ్ గా ప్రకటించినట్టు తెలిపారు. లంబాడీల ఆరాధ్య దైవం గా కొలిచే శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కి భారీ ఎత్తున పూజా కార్యక్రమాలు ఉంటాయని గిరిజనుల మనోభావాల కనుగుణంగా ప్రభుత్వం ఫిబ్రవరి 15న సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.పండుగ రోజున జెండాలను ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అనంతరం భోగభండార్ (సిరా అన్నదానం) చేస్తారని తెలిపారు

## ఎంఆర్‌పిఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక కార్యక్రమానికి వెళ్లకుండా మంగళవారం ఉదయం పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులను అనుమతి లేదంటూ వారిని హుజూర్‌నగర్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ ఎంత మంది అడ్డువచ్చినా ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సాధించడం ఖాయమని అన్నారు.

# అన్ని గ్రామపంచాయతీల్ని గెలిపించుకోవాలి



సత్తుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాత వా ర్త

నియోజకవర్గం లోని అత్యధిక గ్రామ పంచాయతీ లను గెలిపించుకొని పంచాయతీల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని నాయకులకు కార్యకర్తలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని తల్లాడ కల్లూరు పెనుబల్లి ఏం సూరు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లతో సోమ, మంగళవారం రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ మట్టా దయానందు పై విధంగా అన్నారు. రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాది దాటిన సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్న దృష్ట్యా ఏ సమయంలో నైనా వీటికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉందని కార్యకర్తలు ఇప్పటినుంచే ఆ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలోని ముగ్గురు మంత్రులైన బట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరావు లా సహాయ సహకారాలతో కోట్లాది రూపాయలు నిధులతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలు దశలవారీగా అమలు చేస్తున్నామని వాగ్దానాలు చేయనటువంటి పనులు కూడా చేస్తున్న పనులు ప్రజలకి కార్యకర్తలు నాయకులు గ్రామాల్లో వివరించాలని ఈ సందర్భంగా డాక్టర్ అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేనటువంటి రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతులకు, ఉచితంగా పేదలకు విద్యుత్తు, మహిళలకు బస్సు లో ఉచితంగా ప్రయాణం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, తదితరపథకాలను ఇందిరమ్మ పాలన లోనే సాధ్యమవుతుందని ప్రజలకు వివరించాలని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి కల్లూరు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు భీమిరెడ్డి సుబ్బారెడ్డి తోట సుజలా రాణి ఎం డి క మలపాషా దొడ్డ శ్రీనివాసరావు పింగళి శామ్యూల్ పలు మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం



తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దేశ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్‌కి ధన్యవాదాలు తెలియజేస్తూ బిజేపి పార్టీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ ప్రతిపక్షాలు సైతం మెచ్చుకునేలా మహిళలు ఆర్థికంగా పెంపొందించడానికి కుటుంబ బాధ్యతలు తెలిపిన మహిళగా నిర్మల సీతారామన్ మహిళల అభ్యుదయానికి కృషిచేస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల రమేష్, నన్నపనేని శారద, సంగీతం సాయి చందు, ఆపద వెంకట రామారావు, వాడపల్లి నాగేశ్వరరావు, వేము అశోక్, చౌడా నాగేశ్వరరావు, గొల్లమందల నరేష్, గురునాథం, కటికి నరసింహారావు, బత్తుల బాలకృష్ణ, యద్దనపూడి శ్రీనివాసరావు, నరసింహారావు, బత్తుల బాలకృష్ణ, యద్దనపూడి శ్రీనివాసరావు, పులి వెంకటేశ్వర్లు, కాంపల్లి వీరయ్య పాల్గొన్నారు.

## తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

కల్లూరు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు భోజన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కళాశాల డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ పసుమర్తి చందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా డాక్టర్ యుగంధర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన తుమ్మల కంటే మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, రాబోయే రాజకీయాలలో మంచి నాయకునిగా ఎదగాలని, తండ్రిని మించిన తనయునిగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి సమక్షంలో జన్మదిన కేక్‌ను కట్ చేసి విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, ఇందిరమ్మ కమిటి సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, పెద్దబోయిన శ్రీను, ఏనుగు సత్యంబాబు, బాగం ప్రభాకర్ చౌదరి, దారా రంగా, మట్టా రామకృష్ణ, నోటి కృష్ణారెడ్డి, బాల, యాసా శ్రీకాంత్, మిమిక్రీ కిషోర్, కనకపూడి జయరాజు, కుంచాల గురవయ్య, ఈసుబ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించండి



సత్తుపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

గుర్తింపు సంఘం అయిన ఏఐటియుసి నాయకులకు సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం ఏరియా జియం సాలెం రాజుమధ్య సోమవారంఏరియా విధానపరమయిన సమావేశం జరిగినది. ఈ సమావేశము నందు 10 డిమాండ్లను యాజమాన్యం ముందు పెట్టడం జరిగినది. ఈ సమావేశము నందు మహిళా కార్మికులకు ప్రత్యేక రెస్ట్ రూమ్స్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశములో సత్తుపల్లి లోని సింగరేణి కాలనీవాసులకు కమ్యూనిటీ హాలు, కాలనీ నందు జిమ్, స్విమ్మింగ్ పూల్, సూపర్ బజార్ లను నిర్మించుటకు అవసరమైన అన్ని చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించడం జరిగినది. అలాగే సత్తుపల్లి సి.హెచ్.పి నందు శైలో బంకరు నందు పాడైపోయిన లిఫ్ట్ ను నెల రోజుల లోపే బాగుచేయిస్తామని హామి ఇచ్చి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఈ సమావేశం నందు కొత్తగూడెం ఏరియా జియం షాలెంరాజు , పర్సనల్ డిజియం శివకేశవులు , యస్ వో టు జియం కోటిరెడ్డి , మరియు సంబంధిత శాఖా అధికారులు కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం నాయకులు మరియు జియం లెవల్ స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ అయిన ఎఐటియుసి బ్రాంచి కార్యదర్శి యం. మల్లికార్జున్, సత్తుపల్లి బ్రాంచి కార్యదర్శి సముద్రాల సుధాకర్ , అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జె గట్టయ్య పాల్గొన్నారు.

## పాఠశాలలో అల్పాహారం ఏర్పాటు



.వేంసూర్,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త.

వేంసూర్ మండలంలోని వేంసూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న 39 మంది విద్యార్థులకు అల్పాహారం అందించడానికి దాతలు వితరణ గావించారు.ఇదే పాఠశాలలో చదివినటువంటి 199495 పూర్వ విద్యార్థులు 12,100 రూపాయలు,పిల్లి సర్వేశ్వరరావు హైదారాబాద్ 10,000 రూపాయలు,ఆరోగ్య మాత ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సాయికుమార్ 10,000 రూపాయలు, కంకటి రాములు మర్లపాడు 5000,పోలిశెట్టి శ్రీనివాస్ 3000,వంట్ల రమేష్ భీమవరం 2000 వితరణ గావించారు. మరియు పాఠశాలలోని విద్యార్థులు మంచినీటికి ఇబ్బంది పడకుండా మినరల్ వాటర్ సౌకర్యం 94 95 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థి ఫక్రుద్దీన్ 10,000 వితరణతో పాఠశాలలోని విద్యార్థులకు మినరల్ వాటర్ సౌకర్యం ఏర్పాటు చేశారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## లంకపల్లిలో ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



పెనుబల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.లంకపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ ఆత్మ కమిటి ఛైర్మన్ నున్నా రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు తుమ్మల యుగంధర్ ప్రత్యేకంగా వచ్చి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామస్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు నున్నా రామకృష్ణ, మామిళ్ళ సత్యనారాయణ, నక్కా ఆనంద్ కుమార్, కొనపాకుల రాంబాబు, గాయం రాంబాబు, బత్తుల చందర్‌రావు, ఇంజిమళ్ళ రాజాలతో పాటు లంకపల్లి నున్నా యువసేన యువకులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...



రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పెనుబల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, మిట్టపల్లి కిరణ్‌కుమార్, దొంతు మాధవ్, నిరంజన్, కమలాకర్, కాసులు, మేకతొట్టి కాంతయ్య, మోరంపూడి బాబురావు, ప్రకాష్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచుల్లో కరెంట్ వైర్లు

కల్లూరు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

పెద్దకోరుకొండి సబ్‌స్టేషన్ పరిధిలో గల వ్యవసాయ అవసరాల నిమిత్తం ఇచ్చిన విద్యుత్ ట్రాన్స్‌ఫర్ పరిధిలో వెన్నవల్లి, పెద్దకోరుకొండి రెవెన్యూ సరిహద్దులో గల విద్యుత్ స్థంభాల నుంచి సుమారు 10, 15 ఎకరాల దూరంలో అక్రమంగా పలు జాయింట్లతో ఉన్న కరెంట్ తీగలను చెట్ల మీద, తాటి చెట్ల మీద కర్రలతో కట్టి విద్యుత్ మోటార్‌కు విద్యుత్ సప్లై ఇచ్చి స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలో స్థానికంగా ఉన్న తాటిచెట్లకు వైర్లు కట్టడం వలన తాటి మట్టలు, రంపల వలే ఉండి గాలికి, కోతులకు వైర్లు డామేజర్ అయి తెగి కిందనే ఉన్న వరి పొలాలపై పడటం వలన వరి పొలాల్లో నీళ్ళు ఉండటం ద్వారా విద్యుత్ సరఫరా చాలా దూరం వరకు నీటి ద్వారా వెళ్ళి స్థానికంగా పనిచేసుకునే రైతులకు, అదే విధంగా మేతకు వచ్చిన పశువులకు కరెంట్ షాక్ తగిలి ప్రమాదాలు జరిగే పరిస్థితి లేకపోలేదు. ఈ విషయమై చాలా సార్లు స్థానిక లైన్‌మెన్ శోభన్‌కు తెలియజేగా మేము చూస్తాం అని దాట వేశారు. ఎఈకి సమాచారం ఇవ్వగా మా లైన్‌మెన్‌ను పంపిస్తా అని హామీ ఇచ్చారు.

## కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కూసుమంచి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన అనే లక్ష్యాలతో 1998 అక్టోబర్ రెండున ఏర్పడిన సంఘం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం అని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కరుణ శ్రీ ఆధ్వర్యంలో సంఘం నూతనసంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ జనాభా దామాషా ప్రకారం అధిక నిధులు కేటాయించి ఆయా గూడాలను అభివృద్ధి చేయాలని అనేక పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఆ స్ఫూర్తితోనే క్యాలెండర్‌లో సాంఘిక సంఘసంస్కరణ ఉద్యమ మహానుభావులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతీరావ్‌పూలే, పెరియార్ రామస్వామి, నారాయణ గురు, పుచ్చలపల్లి సుందరయ్య ఫొటోలతో ముద్రించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఫిబ్రవరి 16న జరిగే పాలేరు డివిజన్ సమావేశానికి కూసుమంచి మండలంనుంచి అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు మామిడాల ఉపేందర్, మండల కార్యదర్శి గోపి జానకిరాములు, ఉసికెల నాగరాజు, మునగాల నవీన్, శైవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి యాదవునికి రూ.2లక్షల నగదుబదిలీ చేయాలి



**కూసుమంచి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** తెలంగాణ ప్రభుత్వం యాదవులకు ఇవ్వాల్సిన గొర్రెల పంపిణీ పథకంలో గొర్రెలకు బదులుగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యాదవునికి రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని ఖమ్మంజిల్లా యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పాలేరు అంబేద్కర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సమావేశానికి దాసరి వెంకన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా నాగభూషణం యాదవ్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు మేనిఫెస్టోలో పెట్టిన అంశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎందుకు విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. ఖమ్మంజిల్లాలో గొర్రెల సొసైటీకి కేటాయించిన నాలుగున్నర ఎకరాల భూమిని వేరే అవసరాలకోసం కేటాయించడం సరైనది కాదని వెంటనే ఆ స్థలాన్ని గొర్రెల సొసైటీకి చెందే విధంగా జీవో జారీ చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కూసుమంచి మండలకేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసేందుకు మంత్రి కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ సంమావేశంలో జిల్లా కార్యదర్శి వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్యయాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బారి మల్సూర్‌యాదవ్, జిల్లా కన్వీనర్ కోడి లింగయ్యయాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతియాదవ్, జిల్లా కార్యదర్శి, 30వడివిజన్ కార్పొరేటర్ ముక్కల కమలయాదవ్, జిల్లా యూత్ అధ్యక్షుడు జడ మల్లేష్‌యాదవ్, కూసుమంచి మండల నాయకులు రాసాల శ్రీశైలం, ఎల్లావుల కృష్ణయ్య, నూకల హుస్సేన్, నరసింహులగూడెం మాజీ సర్పంచ్ జక్కుల వెంకటేశ్వర్లు, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బజేటి శ్రీనివాస్‌యాదవ్, బక్కతట్ల ఉప్పయ్య, శ్రీరాముల రాము, లోడిగ లింగమల్లు, బారి రమేష్, ఆదప్ప సతీష్, పెరుగు సైదుబాబు, వీరస్వామి, కన్నెబోయిన నాగేశ్వరరావు, ఎర్రబోయిన సురేష్, నూకల శోభన్‌బాబు, వీరబోయిన వీరస్వామి, మల్లెబోయిన లింగయ్య, గుంటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోవద్దు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోకుండా జీవన విధానాన్ని సులభతరం చేసుకున్నట్లయితే క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చునని నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. వరల్డ్ క్యాన్సర్ డేను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ వాధి వలన జరిగే అనర్థాలను ఆయన విద్యార్థులకు వివరించారు. క్యాన్సర్ వ్యాధి రాకుండా ఏవిధంగా జీవన విధానం కొనసాగించాలనే విషయమై ఆయన విద్యార్థులకు చెప్పారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్‌ను ఆకళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, అధ్యాపకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాకానా వైద్యులు డాక్టర్ నిరోషా, డాక్టర్ మాధవి, హెచ్‌ఇవో చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ అనీల్‌కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ బి.వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయటమే లక్ష్యం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** జిల్లాలో ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయలనే లక్ష్యంతో తమ సంస్థ ముందుకు సాగుతున్నదని టిజి ఎన్‌పిడిసిఎల్ సంస్థ ఎస్ఈ సురేందర్ వెల్లడించారు. మంగళవారం ముజ్జుగూడెం గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ నందు ఇంటర్ లింక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ సురేందర్ మాట్లాడుతూ జిల్లా లోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 39 విద్యుత్ సబ్ స్టేషన్‌లలో ఇంటర్ లింక్‌ల లైన్‌లను చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు రఘునాథపాలెం, నేలకొండపల్లి, ముజ్జుగూడెం విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో ఇంటర్ లింక్‌లైన్‌లు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఇంటర్ లింక్ లైన్ వలన సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండదని ఆయన అన్నారు. విద్యుత్ సరఫరాను నిరంతరం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థ డీఈ చింతమళ్ల నాగేశ్వరరావు, ఏడి కోక్యానాయక్, నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కే.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 6న జరిగే విస్తృత సమావేశంను జయప్రదం చేయండి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** ఈ నెల 6వ తేదీన కూసుమంచి లోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్‌హాల్ నందు జరుగనున్న నియోజకవర్గం స్థాయి యాదవులు, గొర్రెలు పెంపకందారుల విస్తృత స్థాయి సమావేశంను జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల మల్లిబాబుయాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షుడు చిత్తూరి సింహాద్రి యాదవవ్ పిలుపు నిచ్చారు. పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవులు, గొర్రెలు పెంపకందారుల విస్తృత స్థాయి సమావేశంను విజయవంతం చేయాలని మంగళవారం కరపత్రాలను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె కృష్ణారావు, మల్లెబోయిన శ్రీనివాస్, చిలకల భూషయ్య, మెట్టెల నాగేశ్వరరావు, కనకబండి రమేష్, మేకల ప్రసాదు, సైదులు, మన్నె రాధాకృష్ణ, రమణ, మన్నె శ్రీను, మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## గోళ్ళ శ్రీనివాసరావుకు సతీవియోగం





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** బైరవునిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోళ్ళ శ్రీనివాసరావు సతీవియోగంకు గురైనారు. గోళ్ళ శ్రీనివాసరావు సతీమణి గోళ్ళ స్వర్ణలత మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, కనకబండి మధుసూదనరావు, బొల్లం సత్యనారాయణ, పెద్దపాక వెంకటేశ్వర్లు మృతురాలు గోళ్ళ స్వర్ణలత భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపంను, సానుభూతిని తెలిపారు. అలాగే, మృతురాలు గోళ్ళ స్వర్ణలత భౌతికకాయంను నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, వాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం, వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు యర్రా నాగేశ్వరరావు మృతురాలు గోళ్ళ స్వర్ణలత భౌతికాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, మృతురాలు గోళ్ళ స్వర్ణలత మృతదేహంను మండల కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, యడవల్లి నాగరాజు, గోపి ఉపేందర్, మరికంటి రమేష్ సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించండి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ నేలకొండపల్లి మండలం నందు మూడు దశలుగా నిర్వహించిన ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమంకు మంచి స్పందన వచ్చిందని ఆయన చెప్పారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో 50,103 ఓటర్లు ఉన్నట్లు ఆయన చెప్పారు. మండలంలో ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంఇవో బి.చలపతిరావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల నరేష్ , గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింబించేలా

# పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**యాత్రికులను ఆకర్షించేలా**

**పాలేరు లేక్ పార్క్ వద్ద**

**పనులు చేపట్టాలి**

**పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం**

**ఖిల్లా అభివృద్ధికి చర్యలు**

**పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై**

**సమీక్షించిన జిల్లా కలెక్టర్**

*ఖమ్మం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను



తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. బౌద్ధ స్థూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు. ప్రపంచంలోని ఏథెన్స్ లోని పార్థినన్, ఈజిప్టు కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు సులువుగా చరిత్ర అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్ది, చక్కటి ప్రాంతం సందర్శించిన అనుభూతి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు పార్క్ వద్ద అవసరమైన టాయిలెట్ బ్లాక్, టికెట్ కౌంటర్, ముఖ్యమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకుల బోటింగ్ కు చర్యలు చేపట్టాలని, కాటేజీ ల నిర్మాణానికి ప్రణాళిక చేయాలని తెలిపారు. ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలుమార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు అక్కడ నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్ లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖిల్లా చుట్టూ ఫెన్సింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోప్ వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఒ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డిఇ లు ఎన్. రామకృష్ణ, ఎం. వి. శ్రీధర్, పురావస్తు శాఖ ఏడి లు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ మాయం వెనుక "హస్తం" ఎవరిది..?

**15 రోజులుగా కనిపించని**

**ఇసుక ట్రాక్టర్**

**ఇరు డిపార్ట్మెంట్లు వింత వివరణలు**

**రెవిన్యూ పోలీసు శాఖల**

**తీరుతో గందరగోళం**

*ములకలపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

పిల్లి గుడ్డిదైతే ఎలక ఎకసెకాలాడిందట సరిగ్గా ములకలపల్లి రెవిన్యూ పోలీస్ అధికారుల తీరు ఇలాగే ఉంది. సాక్షాత్తు మండల మేజిస్ట్రేట్ తహశీల్దార్ ఇసుక ట్రాక్టర్ మాయం అయిన ఘటనపై పిర్యాదు చేసి 15 రోజులు గడుస్తున్నా మాయమైన ట్రాక్టర్ ఎక్కడుంది...? ఎవరు మాయం చేశారు అన్న విషయంపై పోలీసులు స్పందించక పోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరు డిపార్ట్మెంట్లు ఒకరిపై ఒకరు పొసగని సమాధానాలు, స్టేట్ మెంట్లు ఇస్తూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. రెండు డిపార్టమెంట్లు ఎందుకు ఇలా బాధ్యత రాహిత్యంతో వ్యవహరిస్తున్నాయి..? ప్రజల్లో హుందాగా ఉండాల్సిన అధికారులు ప్రజల్లో ఎందుకు మలకన అవుతున్నారో అర్థం కావడం లేదు. అసలు ఇసుక ట్రాక్టర్ మాయమైన విషయమై మండల వ్యాప్తంగా ఇంత చర్చ జరుగుతుంటే రెండు శాఖల ఉన్నతాధికారులు సైతం ఎందుకు స్పందించకుండా



వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. అసలేం జరిగింది..? మండలంలో గత నెల 17న మూకమామిడి శివారులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ములకలపల్లి గిర్దవర్2 బాదావత్ భద్రు ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి రెవిన్యూ కార్యాలయానికి తరలించారు. అధికారులు సీజ్ చేసిన ట్రాక్టర్ గత నెల 20న మాయమైందని గుర్తించారు. అనంతరం ట్రాక్టర్ మాయం ఆయన ఘటన పై పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా పిర్యాదు చేసినట్లు రెవిన్యూ అధికారులు చెపుతున్నారు. ట్రాక్టర్ మాయమై నేటికి పదిహేను రోజులైనా కేసు పురోగతి లేకపోవడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక ట్రాక్టర్ ను ఎవరైనా అపహరించారా...? లేక ఏం జరిగింది అన్న విషయంపై గందరోళం నెలకొంది. ఈ విషయమై అధికారులు తాత్సర్యం చేయడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెవిన్యూ అధికారులు మాత్రం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని చెపుతూ చేతులు దులుపుకుంటున్నారు. ట్రాక్టర్ మాయంపై సాక్షాత్తూ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, తహశీల్దార్ పిర్యాదు చేసినా కేసునమోదు చేసోవడం ఆశ్చర్యానికి గురి స్తుంది. ట్రాక్టర్ మాయం లో పోలీస్, రెవిన్యూ శాఖల పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయం... డబ్బు కేసును ముందుకు పోకుండా చేస్తున్నాయా...?ఇసుక అక్రమ రవాణా కేసులో రెవిన్యూ అధికారులు సీజ్ చేసిన ట్రాక్టర్ విషయంలో స్థానికంగా ఉన్న అధికార పార్టీ నేతలు ఒత్తిడి చేసినట్లు తెలుస్తుంది. కేసులు నమోదు చేయకుండా వదిలేయాలని అధికారులను మేనేజ్ చేసినట్లు చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో రెవిన్యూ అధికారులు ట్రాక్టర్ యజమాని దగ్గర కొంత నగదు తీసుకొని గుట్టుచప్పుడు కాకుండా వ్యవహరిస్తూ కేసు విషయం లో గందరగోళం చేస్తున్నట్లు తెలియ వస్తుంది. రాజకీయ ఒత్తిడి మూలాంగా ఇటు పోలీసు శాఖ కూడా అంటి ముట్టనట్లు తప్పించుకు తిరుగుతున్నట్లు పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఈ విషయమై స్థానిక తహశీల్దార్ జి పుల్లారావు ను వివరణ కోరగా ట్రాక్టర్ మాయమైన ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాం. ఎస్సై కిన్నెర రాజశేఖర్ ను వివరణ కోరగా పిర్యాదు చేసిన మాట నిజమే . రెవిన్యూ అధికారులు ఫైన్ విధించి వదిలేశారని తెలిపారు. పోలీస్ రెవిన్యూ అధికారులు పొంతన లేని సమాధానాలు చెప్పడమే ఇందులో కొసమెరుపు. ఉన్నతాధికారులు స్పందించకుంటే ఈ గందరగోళానికి తెరపడదు.

## అంగరంగ వైభవంగా

## రథసప్తమి కళ్యాణం

*ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*



ఖమ్మం నగరంలో రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న స్వయంభు కరిగిరి శ్రీలక్ష్మీరంగనాథ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం రథసప్తమి సందర్భంగా శ్రీరంగనాథ స్వామి వారి వార్షిక కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు . ఆలయ అనువంశిక అర్చకులు బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు శ్రీమతి దంపతులు పట్టువస్త్రములు సమర్పించగా అర్చకుల వేదమంత్రాల నడుమ శ్రీవైష్ణవ సాంప్రదాయ పాంచరాత్ర ఆగమానుసారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన



అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు , ఆచార్య సందీప్ , ఆచార్య శ్రీరామ్ , ప్రసాద్ స్వామి శ్రీవత్సాంకిత్ , భక్తమండలి చైర్మన్ జూలకంటి సతీష్ , మరింగంటి చక్రధర్మానస , నండూరి విఠల్ అనురాధ దంపతులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## నగరంలో పోలీసులు విస్తృత తనిఖీలు

**10 మందిపై కేసు నమోదు**

**సీఐ వడ్డే ఉదయ్ కుమార్**

*క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*



నగరంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అర్ధరాత్రి వేళలో రోడ్లపై తిరుగుతున్న పదిమందిపై కేసు నమోదు చేశారు, మంగళవారం ఈ మేరకు వన్ టౌన్ సిఐ వడ్డే ఉదయ్ కుమార్ పత్రికలకు విడుదల చేసిన వివరాలిలా ఉన్నాయి , రాత్రి సమయంలో పని బాట లేకుండా వాహనాల తిరుగుతున్న యువకులను గుర్తించి సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశామని పేర్కొన్నారు, బహిరంగంగా మద్యపానం పబ్లిక్ రేసెన్స్ ర్యాష్ డ్రైవింగ్ రాత్రి సమయాల్లో సమయానికి మించి షాపులు తెరవడం పని లేకున్నా రోడ్లపై తిరగడం చట్టరీత్యా నేరమని వివరించారు , బర్త్డే లు పేరుతో నడిరోడ్లపై వాహనాలు అడ్డంపెట్టి ప్రజలకు అస్తవికరం కలిగించే వారిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు, పట్టుబడిన ఎడల సిటీ పోలీస్ యాక్టివ్ అమలుచేసి కోట్లు హాజరుపరచడం జరుగుతుందన్నారు అలాంటి వ్యక్తులకు జరిమానా జైలు శిక్ష పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు ప్రధానంగా శాంతి భద్రతలకు వివాదం కలిగించేలా వ్యవహరించిన చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు రాత్రి వేళలో నిరసన ప్రదేశాల్లో వీధుల్లో సంచరించడం వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రశాంత వాతావరణంలో కలిగించే వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు